




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 355 | కర్నూలు | మంగళవారం జనవరి 27 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు





**జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము**
**ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన**
**ప్రత్యేక ఆకర్షణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు**
**ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్**





న్యూఢిల్లీ,జనవరి26(శ్రీచక్ర) : దేశ రాజధాని దిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలిచ్చింది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్ భారత సైనిక శక్తి పాటవాన్ని సగర్వంగా చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన పలు ఆయుధ వ్యవస్థలను సైనిక దళాలు కర్తవ్యపథ్ వేదికగా అచ్చెరువొందేలా ప్రదర్శించాయి. ఈ కవాతులో తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది. ఈ వేడుకల సందర్భంగా నాలుగు ఎమ్‌ఐ-17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంచర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్కృతిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.

# 77వ గణతంత్ర దినోత్సవ పరేడ్ పది ప్రత్యేకతలు



న్యూఢిల్లీ, జనవరి 26:(శ్రీచక్ర) ఈరోజు భారతదేశం తన 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఢిల్లీలోని కర్తవ్య పథ్ వద్ద ఘనంగా జరుపుకుంటోంది. ఈ ఏడాది పరేడ్ ప్రత్యేకతలు..

1. 'వందే మాతరం' రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దాని వారసత్వాన్ని ఘనంగా స్మరించుకోవడం. బంకిం చంద్ర చట్టోపాధ్యాయ్ 1876లో రచించిన ఈ గేయం స్వాతంత్ర్య సమరంలో ప్రేరణాత్మక శక్తిగా నిలిచింది. ఈ మైలురాయిని పరేడ్‌లో ప్రత్యేకంగా హైలైట్ చేస్తున్నారు. థీమ్.. '150

2. భారతదేశ అభివృద్ధి ప్రయాణం, సైనిక బలం, సాంస్కృతిక వైవిధ్యం, పౌరుల భాగస్వామ్యం తో కూడిన అద్భుతమైన ప్రదర్శన ఈ ఏడాది పరేడ్‌లో భాగం.

3. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ ఈ రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథులు. ఇది భారత్-యూరోపియన్ యూనియన్ సంబంధాలకు ప్రతీక. 4. పరేడ్ ఫార్మాట్లో మొదటిసారిగా ఫేజ్డ్ బ్యాటిల్ అరే (పోరాట శ్రేణి) ఫార్మాట్‌లో సైన్యం ప్రదర్శన. భారత సైన్యం వైమానిక భాగస్వామ్యం తో కలిపి బలమైన యుద్ధ సన్నాహాలను చూపించబోతోంది. 5. యాక్టివ్ కంబాట్ యూనిఫాంలో 61 క్యావలరీ (61 గుర్రపు సైన్యం), ఇండిజినస్ ఆర్మర్డ్ లైట్ స్పెషలిస్ట్ వెహికల్ (హై మొబిలిటీ రికనైసెన్స్), ధ్రువ్ అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ అండ్ ఆర్మ్డ్ వెర్షన్ రుద్ర, అర్జున్ మెయిన్ బ్యాటిల్ ట్యాంక్ వంటి ఇండిజినస్ ఆయుధాలు ప్రదర్శిస్తారు. 21-గన్ సెల్యూట్ (105 ఎఎ లైట్ ఫీల్డ్ గన్స్‌తో) సైనిక ప్రదర్శనలు ఈ పరేడ్ లో మరో ప్రత్యేకత.

# అమరావతిలో ఘనంగా గణతంత్ర వేడుకలు





అమరావతి, జనవరి 26:(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తొలిసారిగా 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఎగరవేశారు. హైకోర్టు సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైదానంలో ఈ వేడుకలు నిర్వహించారు. రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితోపాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. జెండా ఆవిష్కరణ అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ స్వీకరించారు. ఈ ఏడాది వేడుకల్లో 22 అలంకృత శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వందేమాతరం, పది సూత్రాల మిషన్, అటవీ శాఖ, ఇరిగేషన్ శాఖ, పాఠశాల విద్య, వ్యవసాయ శాఖ, సీఆర్‌డీఏ తదితర విభాగాల శకటాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో రూపొందించిన శకటాలను ప్రదర్శించారు. ఈ వేడుకలకు అమరావతి రైతులు, స్థానికులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

# డిగ్రీ పట్టా కేవలం కాగితం కాదు.. అది మీ బాధ్యతకు నిదర్శనం

**ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి జాతీయ ఛైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్**





పాండిచ్చేరి, జనవరి 26 (శ్రీచక్ర): డిగ్రీ పట్టా అనేది కేవలం కాగితం కాదు అది మీ భాధ్యతకు నిదర్శనం అని ఆదివారం పాండిచ్చేరిలో ఆసియాన్ ఇంటర్నేషనల్ కల్చర్ రీసర్చ్ యూనివర్సిటీ మరియు అమెరికన్ విష్డం పీస్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాన్వకేషన్ కార్యక్రమంలో సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఛైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యకు వయసుతో సంభందం లేదు అని, అర్హత, ఆసక్తి, కృషి, పట్టుదల ఉంటే ఏ వయసులో అయినా ఉన్నత స్థాయికి, హోదాకు చేరుకోవచ్చు అన్నారు. మీ నైపుణ్యమే మీ నిజమైన ఆస్తి అని, మనలోని నైపుణ్యతను బయటికి తేవాలి అంటే సంకల్పం, కృషి , పట్టుదల ఉండాలన్నారు. సౌత్ ఇండియాలో ఎంతో మందికి ఉన్నత గౌరవం, హోదాలు అందుకునేలా ఉన్నత శిఖరాలకు చేరుకునేలా డిగ్రీ పట్టాలు, అలాగే మీరు అనేక రంగాల్లో చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఇస్తున్న గౌరవ డాక్టరేట్ డిగ్రీలకు యూనివర్సిటీ ప్రతినిధులకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ నిరంతరం విద్యార్థిగా ఉండాలన్నారు. సమాజానికి ఉపయోగపడేలా, దేశ భవిష్యత్ కు నైపుణ్య సారధులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం డా. కొప్పుల విజయ్ కుమార్ కు యూనివర్సిటీ వారు సన్మానం , హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు, శ్రీలంక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగత నిర్మాణంపై ఫోకస్..



అమరావతి, జనవరి 26 (శ్రీచక్ర) ఏపీ రాజకీయాల్లో అధికార తెలుగుదేశం పార్టీ (ుఆఖ) తన సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసే దిశగా అడుగులు వేస్తోంది. జిల్లా కమిటీల నియామకం పూర్తి కావడంతో, రాష్ట్ర కమిటీ ఎంపికపై కసరత్తు ముమ్మరం చేసింది. రేపు (జనవరి 27) మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో 25 పార్లమెంటరీ నియోజకవర్గాల నేతలతో సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ భారీ వర్క్ షాప్ నిర్వహించనున్నారు. నాయకత్వ పటిష్టత, రాబోయే సవాళ్లు, పార్టీ బలోపేతమే ఈ సమావేశం ప్రధాన అజెండాగా తెలుస్తోంది. ఈ కార్యక్రమం టీడీపీ భవిష్యత్ వ్యూహాలకు దిశానిర్దేశం చేయనుంది. 2024 ఎన్నికల విజయం తర్వాత, ప్రభుత్వ పాలనతో పాటు పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపేందుకు చంద్రబాబు, నారా లోకేశ్ కసరత్తు చేస్తున్నారు.

**జిల్లా కమిటీల భర్తీ పూర్తి..:** టీడీపీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే క్రమంలో హైకమాండ్ ఇటీవలే అన్ని జిల్లాలకు సంబంధించి నూతన కమిటీలను ప్రకటించిన విషయం తెలిసిందే. సామాజిక సమీకరణలు, సీనియారిటీ, యువతకు ప్రాధాన్యత ఇస్తూ ఈ ఎంపిక జరిగింది. ముఖ్యంగా యాక్టివ్‌గా ఉన్న కార్యకర్తలకు గుర్తింపునిస్తూ ఈ పదవులను కేటాయించారు.

**రాష్ట్ర కమిటీ ఎంపికపై కసరత్తు..:** జిల్లా కమిటీల ప్రక్రియ ముగియడంతో ఇప్పుడు అందరి దృష్టి రాష్ట్ర కమిటీ వైపు మళ్లింది. రాష్ట్ర కమిటీలో కీలక బాధ్యతలను ఎవరికి అప్పగించాలనే అంశంపై చంద్రబాబు, లోకేశ్ సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. కొత్త రక్తంతో పాటూ అనుభవం ఉన్న నేతలకు రాష్ట్ర కమిటీలో పెద్ద పీట వేయనున్నట్లు సమాచారం.

**వర్క్‌షాప్..:** టీడీపీ చరిత్రలో జిల్లా కార్యవర్గాలకు నిర్వహించే ఈ వర్క్‌షాప్ అత్యంత కీలకంగా మారింది. ఈ వర్క్‌షాప్‌కి చంద్రబాబు, లోకేశ్, 25 పార్లమెంటరీ నియోజకవర్గాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కీలక నేతలకు ఇప్పటికే అధికారిక ఆహ్వానాలు అందాయి. ఈ వర్క్‌షాప్‌లో అధినేత కేడర్‌కు పలు అంశాలపై దిశానిర్దేశం చేయనున్నారు. ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని ఎలా అభివృద్ధి చేయాలి..?. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి..? అనే అంశాలపై మార్గనిర్దేశం చేయనున్నారు. కేవలం అధికారంలో ఉన్నామనే ధీమాతో కాకుండా, క్షేత్రస్థాయిలో పార్టీ ఓటు బ్యాంకును మరింత స్థిరపరుచుకోవడంపై చంద్రబాబు.. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. ప్రభుత్వం, పార్టీ మధ్య సమన్వయం ఎలా ఉండాలి..? కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం దృష్టికి ఎలా తీసుకెళ్లాలి..? అనే అంశాలపై చంద్రబాబు పలు సూచనలు చేయనున్నారు.

# సంపాదకీయం

## రాష్ట్రాలతో గవర్నర్ల పంచాయితీ

దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం గవర్నర్ల తీరుపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కేంద్ర-రాష్ట్ర సంబంధాల మధ్య వారధిగా ఉండాల్సిన గవర్నర్లు, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలతో ఢీ అంటే ఢీ అనే స్థాయికి వెళ్లడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆందోళన కలిగి స్తోంది. భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రానికి అధిపతి గవర్నర్. కానీ, అధికారం మాత్రం ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వానిదే. అయితే ఇటీవల కాలంలో ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, కర్ణాటకలలో గవర్నర్లు అనుసరిస్తున్న తీరు రాజ్యాంగ సంప్రదాయాలను తుంగలో తొక్కేలా ఉందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పుకు గౌరవం ఇవ్వాల్సిన స్థానంలో ఉన్న వ్యక్తులు, రాజకీయ ఏజెంట్లుగా మారుతున్నారా? అనే సందేహాలు కలగక మానవు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 176(1) ప్రకారం, ప్రతి ఏటా మొదటి అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగించడం ఒక తప్పనిసరి ప్రక్రియ. ఈ ప్రసంగం గవర్నర్ వ్యక్తిగత అభిప్రాయం కాదు అది ప్రభుత్వం రూపొందించిన విధాన పత్రం. కానీ, ప్రస్తుత గవర్నర్లు ఈ సంప్రదాయానికి తూట్లు పొడుస్తున్నారు. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి జాతీయ గీతం అంశాన్ని తెరపైకి తెచ్చి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేయడం చర్చనీయాం శమైంది. రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించే 'తమిళ్ తాయి వాల్తు' విషయంలో ఆయన వ్యవహరించిన తీరు రాష్ట్ర ప్రభుత్వ హక్కులను ప్రశ్నించడమే అవుతుంది. తమిళనాడు అసెంబ్లీ సమావేశాలను ప్రారంభించి ప్రసంగించాల్సిన గవర్నర్ మధ్యలోనే వెళ్లిపోయారు. సభలో జాతీయ గీతం పాడాలని కోరినా సభాపతి వినిపించుకోలేదని లోక్‌భవన్ వెల్లడించింది. దేశంలోని అన్ని శాసన సభలలో గవర్నర్ ప్రసంగానికి ముందు జాతీయ గీతాలాపన చేయడం సంప్రదాయంగా కొనసాగుతోందని, స్టాలిన్ సర్కారు మాత్రం ఈ సంప్రదాయాన్ని బ్రేక్ చేస్తోందని పేర్కొంది. దీనికి నిరసనగా గవర్నర్ ఆర్.ఎన్.రవి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసినట్లు సమాచారం.కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, ప్రస్తుత గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ఇప్పుడు ప్రసంగంలోని కొన్ని భాగాలను కావాలనే వదిలేయడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే అంశాలు ఉండకూడదనే నెపంతో ప్రభుత్వం పంపిన స్క్రిప్ట్‌ను ఎడిట్ చేయడం రాజ్యాంగ విరుద్ధం. తాజాగా కర్ణాటక గవర్నర్ తావర్ చంద్ గెహ్లాట్ కూడా ఇదే బాట పట్టారు. కేంద్రంపై విమర్శలు ఉన్న భాగాలను దాటవేస్తూ ఆయన ప్రసంగించడం, రాష్ట్ర ప్రభుత్వంపై తన ఆధిపత్యాన్ని ప్రదర్శించడమేనని విశ్లేషకులు భావిస్తున్నారు.రాజ్యాంగ పరిషత్ చర్చల్లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గవర్నర్ల పాత్రను చాలా స్పష్టంగా వివరించారు. గవర్నర్‌కు సొంతంగా నిర్ణయాలు తీసుకునే అధికారం చాలా పరిమితమని, రాష్ట్ర మంత్రిమండలి సూచనల మేరకే ఆయన నడుచుకోవాలని స్పష్టం చేశారు. సాధారణంగా రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిన ప్రసంగ పాఠాన్ని గవర్నర్ చదవడం ఆనవాయితీ. అయితే, గురువారం సభకు వచ్చిన గవర్నర్ గహ్లోత్ ప్రభుత్వం సిద్ధం చేసిన ప్రతిని పక్కన పెట్టారు. "ఈ రాష్ట్రం ప్రగతి మార్గంలో నడుస్తోంది.. సమావేశాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా" అని కేవలం రెండు లైన్లు మాత్రమే చదివి సభ నుండి వెళ్లిపోయారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే అంశాలు ప్రసంగంలో ఉండటం పట్ల ఆయన ముందుగానే అనహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.గవర్నర్ తీరుపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్రంగా స్పందించారు. క్యాబినెట్ నిర్ణయాలను గౌరవించకుండా గవర్నర్ రాజ్యాంగ వ్యతిరేక చర్యకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం తయారు చేసిన ప్రసంగాన్ని కాదని, ఆయన సొంతంగా సిద్ధం చేసుకున్న వ్యాఖ్యలు చేయడం చెల్లదని పేర్కొన్నారు. దీనిపై న్యాయ నిపుణులతో చర్చిస్తున్నామని, అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని సీఎం స్పష్టం చేశారు. గత రెండేళ్లుగా ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగాలను యథావిధిగా చదివిన గవర్నర్, ఈసారి వ్యూహాత్మక మార్పు చేయడం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. కేంద్ర-రాష్ట్ర సంబంధాల విషయంలో గవర్నర్ కార్యాలయం రాజకీయ వేదికగా మారుతోందని వారు విమర్శిస్తున్నారు. ఈ పరిణామంతో కర్ణాటకలో పాలక పక్షం, గవర్నర్ మధ్య ఉన్న సంబంధాలు మరింత క్షీణించే అవకాశం కనిపిస్తోంది.బ్రిటిష్ పార్లమెంటరీ విధానంలోని "ది కింగ్ కెన్ డు నో రాంగ్" అనే సూత్రం ఇక్కడ వర్తిస్తుంది. అంటే ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగంలో తప్పులున్నా, ఒప్పిదాలున్నా దానికి బాధ్యత ప్రభుత్వానిదే తప్ప గవర్నర్‌ది కాదు. కాబట్టి, దానిని యథాతథంగా చదవడం గవర్నర్ బాధ్యత. గవర్నర్లు తమకు నచ్చిన పేరాలను చదివి, నచ్చనివి వదిలేయడం వల్ల సభలో జరిగే ధన్యవాద తీర్మానంపై చర్చ అసంపూర్ణంగా మారుతుంది. ప్రభుత్వం ఏయే అంశాలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలని భావిస్తుందో, వాటిని గవర్నర్ అడ్డుకోవడం అంటే పరోక్షంగా ప్రజాతీర్పును అడ్డుకోవడమే.గవర్నర్ వ్యవస్థ అనేది కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయం కోసం ఉండాలి కానీ, రాష్ట్ర ప్రభుత్వాల పనులకు ఆటంకం కలిగించే స్పీడ్ బ్రేకర్ లా మారకూడదు. గవర్నర్లు ఒక రాజకీయ పార్టీ ప్రతినిధులుగా కాకుండా, రాజ్యాంగ రక్షకులుగా వ్యవహరించాలి. సుప్రీంకోర్టు సైతం గతంలో పలు సందర్భాల్లో గవర్నర్ల పరిధిని గుర్తు చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలతో ఘర్షణ పడటం వల్ల అభివృద్ధి కుంటుపడటమే కాకుండా, సమాఖ్య స్ఫూర్తి దెబ్బతింటుంది. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నవారు వ్యక్తిగత, రాజకీయ ఎజెండాలను పక్కన పెట్టి, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## భారత రాజ్యాంగ ప్రతి ఫలాలు అందరికి చేరాలి: జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి









కర్నూలు లీగల్, జనవరి 23 (శ్రీ చక్ర): భారత రాజ్యాంగము అందించే ప్రతి ఫలాలు అందరికి చేరేలా న్యాయవాదులు కృషి చేయాలని కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి అన్నారు. సోమవారం కర్నూలు జిల్లా కోర్టులో ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మొదటి అదనపు జడ్జి పీ.కమలాదేవి, 7వ అదనపు జడ్జి వి.లక్ష్మిరాజ్యం, సీబీఐ జడ్జి ఎం.శోభారాణి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.సరోజనమ్మ, ప్రోహిబిషన్ & ఎక్సైజ్ జడ్జి ఎస్.అనిల్ కుమార్, స్పెషల్ మొబైల్ జడ్జి ఎస్.అనూష్, జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు హరినాథ్ చౌదరి, వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ ఎం.బాలసుబ్రమణ్యం స్పోర్ట్స్ సెక్రటరీ బెస్త సుధాకర్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం క్రీడా పోటీలల్లో గెలుపొందిన న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి అతిథులు బహుమతులు ప్రధానం చేశారు.

## ఏపీఎస్ఆర్టీసీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





ఎమ్మిగనూరు, జనవరి, 26 (శ్రీ చక్ర): ఏపీఎస్ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ సి. మద్దిలేటి నాయుడు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్రం రావడం కోసం ఎందరో మహానుభావులు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెచ్చారని, సుమారు మూడు సంవత్సరాల వరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన కమిటీ ఏర్పడి దేశ దేశాలు తిరిగి అక్కడ ఉన్న అన్ని దేశాలలో రాజ్యాంగాలను పరిశీలించి అన్నిటికంటే మెరుగైన రాజ్యాంగాన్ని రచించి జనవరి 26న గణతంత్ర దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా దేశ నాయకులను అందర్నీ స్మరించుకొని మనం చేస్తున్న పనిని మనస్ఫూర్తిగా చేస్తూ మన దేశానికే కాకుండా పని చేస్తున్న ఏపీఎస్ఆర్టీసీ లో కూడా ఆర్టీసీ కార్మికులందరూ మంచి పేరు తేవడానికి ప్రయత్నించాలని ఆయన కోరారు.ఇదే సందర్భంలో సూపర్ ఇంటెండెంట్ మెకానికల్ ఆంజనేయులు మాట్లాడుతూ తమ,తమ విధులను సరైన సమయంలో వచ్చి సమయాన్ని వృధా చేయకుండా విధులు నిర్వర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఐ 2 వరప్రసాద్ మాట్లాడుతూ డిపో అభివృద్ధిలోకి రావడానికి ప్రతి ఒక్కరు కంకణం కట్టుకొని పనిచేయాలన్నారు. ఆర్టీసీ డిపోకు మరింతగా బస్సుల సంఖ్యను పెంచే విధంగా ప్రభుత్వాన్ని కోరాలని ఆర్టీసీ కార్మికులందరికీ సూచించారు.ఈ సందర్భంగా నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ ఆగస్టు 15 నుండి ప్రారంభమైన ప్రభుత్వ స్కీం స్త్రీ శక్తిని రెండు రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో బాగా నిర్వర్తించాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుచే ప్రశంసలు అందుకున్నామని ఈ విషయమై ఏపీఎస్ఆర్టీసీ లో పనిచేస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు మనస్ఫూర్తిగా పనిచేసినప్పటికీ అయినను కొన్నిసార్లు చిన్న,?౹7:10 జూఎ, 26/1/2026౹ +91 97038 60909: చిన్న తప్పులు జరుగుతున్నాయని అలాంటి తప్పులను డిపో మేనేజర్ దగ్గర నుండి పై అధికారుల దగ్గర వరకు భూతద్దంలో చూస్తూ అలాంటి వారిపై చర్యలు తీసుకునే ప్రయత్నమే చేస్తున్నారే తప్ప వారెందుకు అక్కడ ఆర్టీసీ డ్రైవర్ కానీ కండక్టర్ కానీ అక్కడ ఉన్న సిచువేషన్ బట్టి ఏ విధంగా ప్రవర్తించాల్సి వచ్చిందో అని ఆలోచన చేయకుండా దయచేసి ఏపీఎస్ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ఉద్యోగులపై చర్యలు తీసుకోకుండా వారిని నచ్చజెప్పి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ఇంకా బాగా నిర్వర్తించేలా డిపో కు మంచి పేరు తెచ్చే విధంగా ప్రతి ఒక్క ఆర్టిసి యూనియన్ కార్యకర్తలు అందరూ స్వయం కృషితో బాధ్యతగా తోడ్పడాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో టిఐ 3, ఆఫీసు సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, ఎస్ డి ఐ, లీడింగ్ హ్యాండ్, మెకానిక్స్, హెల్పర్లు, డ్రైవర్, కండక్టర్లు, ఆన్ కాల్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు






మంత్రాలయం , జనవరి , 26,(శ్రీచక్ర) : మండల కేంద్రమైన మంత్రాలయం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంత్రాలయలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల చైర్మన్ మఠ్రి నరసింహులు , ప్రధానోపాధ్యాయులు విశోభరావు , ఎంపిటిసి బోయ వెంకటేష్ , టీడీపీ పట్టణ అధ్యక్షులు వరదరాజు లు జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అలాగేమంత్రాలయం మండలం మాధవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంత్రాలయం మంచాల సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణ రెడ్డి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా ఆఆయనకు విద్యార్థులు స్వాగతం పలికారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లో ఉందన్నారు. పావురాలను ఆకాశంలోకి ఎగరవేసి దేశ శాంతి, ఐక్యతకు ప్రతీకగా సందేశం ఇచ్చారు.అలాగే వివిధ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మాలపల్లి గ్రామంలోని ఓ పాఠశాలలో జిల్లా ఆధికార ప్రతినిధి చావిడి వెంకటేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మంత్రాలయం టీడీపీ మండల సెక్రటరీ కమ్మసాలి నరసింహ , మఠ్రి శివకుమార్ , రాజన్న , సిద్దు , భాధవరం చాకలి రాఘవేంద్ర , విద్యార్థులు, ఉపాధ్యాయులు,విద్య కమిటీ చైర్మన్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రమందుకున్న సీఐ శ్రీనివాసులు,




ఎమ్మిగనూరు, జనవరి, 26 (శ్రీ చక్ర ):- కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి,కర్నూలు జిల్లా ఇన్చార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్, జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్లా చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని ఎమ్మిగనూరు పట్టణ సిఐ శ్రీనివాసులు అందుకున్నారు.కర్నూలు జిల్లాలోని పోలీస్ శాఖలో వివిధ కేసులలో పురోగతి సాధించడంలో ప్రతిభను కనబరిచిన పోలీసు అధికారులకు,పోలీసు సిబ్బందికి జిల్లా ఇన్చార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ ,కలెక్టర్ డాక్టర్ సిరి,జాయింట్ కలెక్టర్ నూరుల్లాలు పలు కేసులలో పురోగతి సాధించిన ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు రిపబ్లిక్ డే సందర్భంగా ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి, చేతుల మీదుగా ఎమ్మిగనూరు పట్టణ సిఐ శ్రీనివాసులు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. వృత్తిపరంగా వివిధ పలు కేసులలో పురోగతి సాధించడంలో డ్యూటీలో ప్రతిభ కనబరిచిన పట్టణ సీఐ శ్రీనివాసులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి, జిల్లా ఇన్చార్జి ఎస్పీ విక్రాంత్ పటేల్, జాయింట్ కలెక్టర్ నూరుల్లా అభినందించారు.

## ఉత్తమ మున్సిపల్ కమిషనర్ గా గంగిరెడ్డి,




ఎమ్మిగనూరు,జనవరి, 26( శ్రీ చక్ర):-ఎమ్మిగనూరు పట్టణాన్ని సుందరీకరణ అభివృద్ధిపతంలోవిశేషసేవలుఅందించిన ఎమ్మిగ నూరుపట్టణాన్నిఅభివృద్ధిలో పరుగులు పెట్టించిన ఎమ్మిగనూరు పట్టణాన్ని సుందరి వనంగా తీర్చిదిద్దినందుకు విశిష్ట సేవలు అందించిన మున్సిపల్ కమిషనర్ ఎన్.గంగిరెడ్డి జిల్లా స్థాయి ఉత్తమఅవార్డును అందుకున్నారు. జనవరి 26న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఏ.సిరి చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ ఎన్.గంగిర్డి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోఆయనచేసినకృషిని గుర్తించి విశిష్ట సేవలు అందించినందుకు మునిసిపల్ కమిషనర్ ఈ పురస్కారం అందుకోవడం తోపట్టణప్రజలు,పట్టణప్రముఖులు శుభకాంక్షలు తెలియజేశారు.

## పెద్దకడబూరు మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు,



పెద్దకడుబూరు, జనవరి, 26 (శ్రీ చక్ర):- పెద్దకడబూరు మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ గీత ప్రియ దర్శిని ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జెర్మియా, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు,విఆర్ఓలు నారాయణరెడ్డి, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, మండల సర్వేయర్ తదితర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయం లో,పోలీస్ స్టేషన్ తో పాటు అన్ని కార్యాలయాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి, దేశభక్తి గీతాలను ఆలపించారు. విద్యా ర్థులు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని దేశ అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు.జాతీయగీతంఅలపించిదేశానికిసేవ చేసిన మహాత్మా గాంధీ, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్, సర్దార్ వల్లభాయ్ పటేల్, అల్లూరి సీతారామరాజు వంటి మహానుభావులను స్మరించుకున్నారు.

## కోటలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కోట : జనవరి 26 (శ్రీ చక్ర):77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కోట మండలంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కటారి.జయ జయ రావు ఆధ్వర్యంలో ఘనంగా జెండాను ఎగరవేసి పలు కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహాసిల్దార్ మల్లికార్జునరావు,తదితర రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.ఎంపీడీవో దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో ఘనతంత్ర వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ వేమారెడ్డి.సౌజన్య రెడ్డి పాల్గొని జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దాసరి. కోటయ్య,ఎంఈఓ దారా. మస్తానయ్య,అగ్రికల్చర్ ఆఫీసర్ సుచేంద్ర ప్రసాద్,డిప్యూటీ ఎండిఓ అల్లీభాష,వైసీపీ నాయకులు షనీల్ రెడ్డి,ఎమ్ డి ఓ సిబ్బంది పాల్గొన్నారు.అదేవిధంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి జెండా ఎగరవేశారు.అనంతరం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ దారా.మస్తానయ్య ఆధ్వర్యంలో జండాను ఎగరవేశారు. కోట బిసి సంక్షేమ హాస్టల్ విద్యార్థులు గణతంత్ర దినోత్సవ సందర్భంగా పలు వేషధారణలతో అందరిని ఆకట్టుకున్నారు.అదేవిధంగా అంగన్వాడి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో టిడిపిఓ ముని కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.అంతేకాకుండా కోట ఎస్సీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఏ.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 77 మీటర్ల జాతీయ జెండాను కోట పట్టణంలో విద్యార్థులు చేత ర్యాలీ నిర్వహించడం జరిగింది.దీనితో కోట పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం అధికారులు కే. జే జే రావు,ఎంపిడిఓ డిలీప్ కుమార్ లు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వాటి యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులుగా నియమితులైన కాటసాని శివ నరసింహ రెడ్డికి అభినందనల వెల్లువ









కల్లూరు, జనవరి 26 (శ్రీచక్ర): వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి కుమారుడు కాటసాని శివ నరసింహ రెడ్డికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా సోమవారం పాణ్యం నియోజకవర్గంలోని యువకులు,నాయకులు కార్యకర్తలు కాటసాని అభిమానులు భారీ ఎత్తున సంఖ్యలో కాటసాని రాంభూపాల్ రెడ్డి నివాసానికి చేరుకొని గజ మాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాటసాని శివ నరసింహారెడ్డి మాట్లాడుతూ ముందుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నిరుద్యోగులకు ఉద్యోగాల అవకాశాలు కల్పించకుండా మోసం చేశారని ఆయన అన్నారు. ప్రతి ఏడాదికి జాబు క్యాలెండర్ ప్రకటిస్తామని నమ్మించి మోసం చేశారని కాటసాని శివ నరసింహారెడ్డి మండిపడ్డారు. మంత్రి నారా లోకేష్ యువగలం పాదయాత్రలో యువత నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చారని, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను అందిస్తామని ఇప్పటికీ అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో యువత సమస్యలపై ఉద్యోగ అవకాశాల పై కుటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి తెలిపారు..

## జెండా ఆవిష్కరణ చేసిన డా.శంకర్ శర్మ



కర్నూలు, జనవరి 26 (శ్రీచక్ర): కర్నూలులో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్స్ కాలనీలోని బాష్యం పాఠశాలలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు కర్నూలుకు చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి అభివందనం చేశారు. ఈసందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్గంలో నడుచుకొని దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. భారత రాజ్యంగం గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు.

## హైదర్ చాంద్ ప్లాజాలో ఘనంగా గణతంత్ర వేడుకలు





కర్నూలు, జనవరి 26 (శ్రీచక్ర): కర్నూలు నగరంలోనిస్థానిక హైదర్ చాంద్ ప్లాజా అపార్ట్మెంట్లో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం 77వ గణతంత్రం దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. న్యాయవాది లక్ష్మీనారాయణ జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి, మన దేశం ఒక సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ వేడుకలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆర్టీసీ బస్సును నడిపిన మహిళ

### ఎస్సీ కార్పొరేషన్ ద్వారా బస్ డ్రైవింగ్ లో శిక్షణ పొందిన తొలి ఎస్సీ మహిళ



కర్నూలు, జనవరి 26 (శ్రీచక్ర): ప్రధాన మంత్రి అనుసూచిత జాతి అభ్యుదయ్ యోజన (ఖఓ-ంఏంజ) పథకం కింద ఎస్సీ యువతకు అందిస్తున్న మోటార్ డ్రైవింగ్ శిక్షణలో భాగంగా, రాష్టం లోనే హెవీ వెహికల్ డ్రైవింగ్‌లో మొట్టమొదటిగా శిక్షణ పొందిన ఎస్సీ మహిళ కర్నూలు నగరానికి చెందిన విశ్వ వాణి. ఈ శిక్షణ లో 20 మంది పాల్గొనగా విశ్వ వాణి ఒక్కటే మహిళ. సోమవారం 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పెరేడ్ మైదానంలో ప్రదర్శించిన శకటాల్లో బస్ డ్రైవింగ్‌లో శిక్షణ పొందిన ఎస్సీ మహిళ స్వయంగా బస్సును నడుపుకుంటూ రావడం ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విశ్వవాణిని అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందచేశారు.

## శ్రీ మఠంలో కర్నూలు జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్టు న్యాయమూర్తి

మంత్రాలయం,జనవరి26,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం కర్నూలు జిల్లా ఆరవ అడిషనల్ స్పెషల్ ఎస్సీ ఎస్టీ కోర్టు న్యాయమూర్తి పి.వాసు కుటుంబ సభ్యులు సోమవారం వచ్చారు. వారికి మంత్రాలయం సిఐ రామాంజులు స్వాగతం పలికారు. వారు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని , పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వీరికి పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు శేషవస్త్రం కప్పి , ఫల మంత్రాక్షితలు , రాఘవేంద్రస్వామి మెమోంటో ఇచ్చి ఆశీర్వదించారు. వారి వెంట ఎస్ఐ మల్లికార్జున , హెడ్ కానిస్టేబుల్ రమణ పాల్గొన్నారు.



# జిల్లా పోలీసు కార్యాలయంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్










కర్నూలు, జనవరి 26 (శ్రీచక్ర): జిల్లా కలెక్టర్, కర్నూలు ఎస్పీతో కలిసి పెరేడ్ వీక్షణ చేసి, సాయుధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ సందేశాన్ని చదివి వినిపించారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు సన్మానం చేశారు.విధులలో ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంసా పత్రాలు అందజేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్ , అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.×కర్నూలు రేంజ్ డిఐజి, జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, జెండా వందనం గావించి తదనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు సిబ్బందికి మిఠాయిలు పంచారు. గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఐజి మేనేజర్ రత్న ప్రకాష్, లైజనింగ్ ఆఫీసర్ తిక్కస్వామి, డిఐజి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. × జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సంధర్భంగా ×కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ సోమవారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, జెండా వందనం గావించి తదనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు సిబ్బందికి మిఠాయిలు పంచారు. గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐలు కేశవరెడ్డి, మధుసుధన్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు ఖాజావలి, హనుమంతయ్య, రంగయ్య , స్పెషల్ బ్రాంచ్, క్యాంపు కార్యాలయ సిబ్బంది పాల్గోన్నారు







కర్నూలు జిల్లా పోలీస్ పేరెడ్ మైదానంలో జరిగిన 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.సిరి నుండి ప్రశంసా పత్రాలు అందుకుంటున్న జిల్లా అధికారులు, పక్కనే జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్







## ఘనంగా జిల్లా జైలులో గణతంత్ర దినోత్సవ వేడుకలు





కర్నూలు లీగల్, జనవరి 23 (శ్రీ చక్ర): పంచాలింగాలలోని కర్నూలు జిల్లా జైలులో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి హాజరయ్యారు. ఖైదీలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్జి జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేసి జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్ గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్, ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు. ఖైధిలకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70 ఏళు ్ళ వయస్సు పైబడిన ఖైధిలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని అన్నారు. త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఖైధి లకు అందించే ఆహారాన్ని,రేషన్ ను వారి ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైధిలను కోర్ట్ వాయిదాలకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించలన్నారు. . ఈ కార్యక్రమంలో జైలు అధికారులు మరియు ఖైదీలు పాల్గొన్నారు.

## మంత్రాలయం మండలంలో రెపరెపలాడిన జాతీయ జెండా

### ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణలు , నృత్యాలు



మంత్రాలయం , జనవరి 26,(శ్రీచక్ర) : మంత్రాలయం మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంత్రాలయం మండల పరిధిలోని తుంగభద్ర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి భారతమాత , గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు , వేసి , జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం వ్యాసరచన ,సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అంతకు ముందు ఆయన కు పాఠశాల విద్యార్థులు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు.అలాగే మంత్రాలయం లోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి గిరిజమ్మ , ఎంపిడిఓ నూర్జహాన్ ,బసాపురం గ్రామంలోని పాఠశాలలో గుర్రెడ్డి భీంరెడ్డి , పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ భీమయ్య , తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమాదేవి , పోలీసు స్టేషన్ లో సిఐ రామాంజులు , ఎస్ఐ మల్లికార్జున , వివిధ ప్రభుత్వ , ప్రవేయిట్ పాఠశాలలోని ఉపాధ్యాయులు , ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు భారతమాత , గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ గణతంత్ర వేడుకల్లో వైఎస్సార్ సీపీ మండల ఇన్చార్జ్ విశ్వనాథ రెడ్డి , వైస్ ఎంపిపి పులకుక్క రాఘవేంద్ర , ఎంపిటిసి వెంకటేష్ శెట్టి , కురువ మల్లికార్జున , గోరకల్ కృష్ణ స్వామి , జనార్దన్ రెడ్డి , బాస్కర్ , వివిధ శాఖల అధికారులు , పాల్గొన్నారు.



శ్రీచక్ర

మంగళవారం జనవరి 25 2026

## కడూరు సొసైటీ కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ ఆణిముత్యం

### నంద కిషోర్ రెడ్డి చేతుల మీదుగా77వ గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణవ





రదయ్యపాలెం జనవరి 26(శ్రీ చక్ర) వరదయ్యపాలెం మండలం కడూరు సొసైటీ కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ ఆణిముత్యం నంద కిషోర్ రెడ్డి చేతుల మీదుగా77వ గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ అనంతరం సొసైటీ రైతులకు రుణాల చెక్కును పంపిణీ చేశారు.. తొందరలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల ధాన్యాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు చేస్తామని సీఈఓ ఎ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో తెలిపారు... ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లు రవిరెడ్డి, రమేష్, రైతులు, కార్యాలయం సిబ్బంది చెంచు కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు శ్రీనివాసుల నాయుడు, ఆయకట్టు ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి, మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణయ్య తదితరులు పాల్గొన్నారు...

## శ్రీసిటీ పోలీస్ స్టేషన్ స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ దయానిధి నాయుడుకు ఉత్తమ అవార్డు...




తిరుపతి జనవరి 26(శ్రీ చక్ర) తిరుపతి జిల్లా శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్ స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐగా పనిచేస్తున్న దయానిధి నాయుడుకు ఉత్తమ అవార్డు వరించింది.సోమవారం తిరుపతిలో జరిగిన రిపబ్లిక్ డే దినోత్సవం వేడుకల్లో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్,ఎస్పీ సుబ్బరాయుడు చేతులు మీదుగా ఉత్తమ అవార్డును దయానిధి నాయుడు అందుకున్నారు.ఈ నేపథ్యంలో ఉత్తమ ప్రశంసా పత్రాన్ని దయానిధినాయుడు అందుకోవడం జరిగింది.పోలీస్ శాఖలో ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ అవార్డు వరించింది

## కోట తాహసిల్దార్ కే.జే జే రావు కు అవార్డులు వెల్లువ



కోట : జనవరి 26 (శ్రీ చక్ర): కోట మండలం స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కటారి.జయ జయ రావు కు రెండు అవార్డులు అందుకోవడం విశేషం.ఈ సందర్భంగా 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా సోమవారం అందుకున్నారు.అంతేకాకుండా గతంలో మొంతా తుఫాన్ నేపథ్యంలో కూడా కోట మండలంలోని ప్రజలకు విశిష్ట సేవలు అందించినందుకు ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకోవడం తెలిసిందే.ఈ సందర్భంగా అతి తక్కువ కాలంలో కోట మండల తాసిల్దార్ గా విధులు నిర్వర్తించి కోట మండల ప్రజలు మన్ననలు పొందడంతో వరుసగా రెండు అవార్డులు పొందారని కోట పట్టణ ప్రజలు అంటున్నారు.దీనితో కోట పట్టణ పలువురు, అధికారులు,నాయకులు, మండల ప్రజలు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

### మహిళా వి ఆర్ ఓ వెంకట రమణమ్మకు కు ప్రశంసా పత్రం అందజేత

కోట: జనవరి 26 (శ్రీ చక్ర): కోట మండలంలోని కోట బిట్– 3 లో విధులు నిర్వహిస్తున్న మహిళా వీఆర్వో వెంకటరమణమ్మకు అవార్డు దక్కింది.ఈ సందర్భంగా సోమవారం నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా,ఎస్పి అజితా వేజెండ్ల చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ నేపథ్యంలో కోట మండలంలో విఆర్ఓ గా బాధ్యతలు తక్కువ కాలంలో చేపట్టినప్పటికీ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తూ విధులు నిర్వహించిన నేపథ్యంలో స్థానిక అధికారులు గుర్తించి ప్రశంసాపత్రం అందుకునేలా చర్యలు చేపట్టడం జరిగింది.ఈ నేపథ్యంలోనే మహిళా వి ఆర్ ఓ వెంకట రమణమ్మకు ప్రశంసా పత్రం అందజేసినట్లు తెలిసింది.ఈ మేరకు తోటి రెవిన్యూ సిబ్బంది తో పాటు కోట బిట్ –3 ప్రజలు అభినందనలు తెలియజేశారు.



## ఎందరో మహానుభావుల కృషి ఫలితమే ఈ గణతంత్రం కేవిబి పురం గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే





వరదయ్యపాలెం జనవరి 26(శ్రీ చక్ర) ఎందరో మహానుభావుల కృషి ఫలితమే ఈ గణతంత్రమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు.సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేవిబి పురం లోని ఏపీ మోడల్ స్కూల్, జడ్పీ హైస్కూల్, కస్తూర్బా బాలికల పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.గణతంత్ర దినోత్సవ వేడుకలకు తమ పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే కు విద్యార్థులు పువ్వుల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు.అనంతరం జెండా వందనం చేసి, విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలను ఎమ్మెల్యే తిలకించారు.ఈ సందర్భంగా వివిధ పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రశంస పత్రం, బహుమతులు అందజేశారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు.ఎటువంటి స్వార్థం లేకుండా అంకిత భావం తో ప్రాణాలకు తెగించి పోరాటాలు చేయడం వల్లే మనకు స్వాతంత్ర్యం దక్కిందని, తద్వారనే ప్రస్తుతంగా, సంతోషంగా ప్రశాంత జీవనం సాగిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## కమల హైస్కూల్ నందు ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు






మార్కాపురం జనవరి 26 (శ్రీ చక్ర)మార్కాపురం తర్లుపాడు రోడ్ లోని కమలా హైస్కూల్ నందు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీ.పి.పవన్ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించి మన దేశ రాజ్యాంగం యొక్క విశిష్టతను తెలియజేశారు. 1959 లో భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి భారతదేశ సర్వభౌమ ప్రజాస్వామ్యం గణతంత్ర రాజ్యాంగ మారిన రోజును స్మరించుకొని ఇది దేశానికి పూర్తిస్థాయి స్వయం ప్రతిపత్తి లభించిన రోజు అని ఆయన అన్నారు.తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాలు డా.స్వరూప్ రంజన్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవానికి మరియు గణతంత్ర దినోత్సవానికి గల వ్యత్యాసాన్ని వివరించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

## భారతీయ సేవా రత్న అవార్డు అందుకున్న ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి



మార్కాపురం జనవరి 26 ( శ్రీ చక్ర)మార్కాపురం రాజస్థాన్ రాజధాని జైపూర్ నగరంలో లోని రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్లోయోగదనం సహారా సమితి వారు ఈ అవార్డు ను డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారిని ప్రదానం చేశారు.ఈ అవార్డు వేడుకల్లో డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారిని స్పెషల్ గెస్ట్ గా ఇన్విటేషన్ పంపారు.డాక్టర్ షేక్ మహబూబ్ వలి యోగదనం సహారా సమితి ఆఫ్ ఇండియా కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గా కోన సాగుతున్నారు.ఈ అవార్డు షేక్ మహబూబ్ వలి ది 111 వ అవార్డు.వీరు చేస్తున్న సమాజ సేవలను గుర్తించి వీరికి భారత్ సేవ రత్నా అవార్డు ను బహుకరించారు.ఈ అవార్డును చీఫ్ జస్టిస్ నరేంద్ర కుమార్ జైన్ రాజస్థాన్ మాజీ జడ్జ్ మరియు చీఫ్ జస్టిస్ ఆఫ్ సిక్కిం, ఆఎఢ అనిల్ కుమార్ జైన్ మరియు మాజీ ఇండియన్ ఎయిర్ఫోర్ గ్రూప్ కెప్టెన్ రమేష్ చంద్రత్రిపాటిమరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ హరేంద్ర సింగ్ ఈ అవార్డును షేక్మహబూబ్ వలి ని ప్రదానం చేసినారు.డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ ఈ అవార్డు ఎంపిక చేసిన యోగ్దానం సహర సమితి ఆఫ్ ఇండియా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## కన్నుల పండుగగా నూతన మార్కాపురం జిల్లా77 వ గణతంత్ర ఉత్సవాలు






మార్కాపురం జనవరి 26. (శ్రీ చక్ర)మార్కాపురం 77వ గణతంత్ర ఉత్సవాలలో భాగంగా మార్కాపురం జిల్లా ఏర్పడిన తర్వాత తొలిసారిగా జరుగుతున్న రిపబ్లిక్ డే వేడుకలు మార్కాపురం పట్టణంలోని ఎస్ వి కె పి మైదానంలో కన్నుల పండుగగా సాగాయి.ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ పులి శ్రీనివాసులు పోలీసులు నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీసులు నిర్వహించిన పరేడ్ అందరినీ ఆకట్టుకుంది. అనంతరం స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యరూపకాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసరెడ్డి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ ముత్తుమల అశోక్ రెడ్డి ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ శ్రీ గూడూరి ఎరిక్సన్ బాబు గారు, ఇతర ప్రజా ప్రతినిధులు , వేల సంఖ్యలో ప్రజలు హాజరై గణతంత్ర ఉత్సవాల్ని ఆసక్తిగా వీక్షించారు.

## వైఎస్ఆర్ పార్టీ సంస్థాగత గ్రామస్థాయి నిర్మాణ సమావేశంలో ముఖ్య అతిథిగా నెల్లూరు పార్లమెంటు పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి

మార్కాపురం జనవరి 26 (శ్రీ చక్ర)మార్కాపురం నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు పార్టీ సంస్థాగత గ్రామ స్థాయి నిర్మాణ సమావేశంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న ఏపీఐఐసి మాజీ చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు శ్రీ జంకె వెంకటరెడ్డి , మాజీ మంత్రివర్యులు శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి మరియు . కందుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ బుర్ర మధుసూదన్ యాదవ్ గారు. ఈ కార్యక్రంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ క్యాలెండర్ ఆవిష్కరణ




కోట :జనవరి 26 (శ్రీ చక్ర):ముందుగా జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన,మర్రి పోలయ్య,రాయపు పోలయ్య,మర్రి అనిల్,తిరుమల పాల డైరీ అధినేత ,శ్రీనివాసులు నాయుడు గారి చేతుల క్యాలెండర్ ఆవిష్కరించారు.అనంతరం బాణసంచా వేడుకలతో జై ఎన్టీఆర్,జై బాలయ్య,నినాదాలు చేపట్టారు.ఈ సందర్భంగా నందమూరి అభిమానులు మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుని నందమూరి వంశంలో జన్మించి తాతగారి నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని నేడు టాలీవుడ్లో తిరుగులేని మ్యాన్ ఆఫ్ మ్యాసెస్ గా ఎదిగారన్నారు.తన అద్భుతమైన నటన,డ్యాన్స్ మరియు డైలాగ్ డెలివరీతో వరుస విజయాలతో దూసుకెళున్న కోట్లాది మంది అభిమానులను మనసును సంపాదించుకున్నాం న్నారు. ఆయన రాబోయే సినిమాల కోసం ఎన్టీఆర్ అభిమానులు ఎదురు చూస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాకం వినోద్,రాయపు రాకేష్, బందిలి బాబు,రూపేష్,పవన్,కోటి,శశి,ప్రశాంత్,సిసింద్రీ,శ్రావణ్ కుమార్,చక్రి, శ్రీకాంత్,వెంకటేష్, గురవయ్య,మదన్,సాయి,సమర,రాజా, సన్నీ,మధు ,నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## మహిళా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉషారాణికు ప్రశంసా పత్రం అందజేత



కోట : జనవరి 26 (శ్రీ చక్ర):కోట మండలంలో స్థానిక ఎస్సీ బాలికల వసతి గృహం నందు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా తిరువాయిపాటి.ఉషారాణి విధులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గూడూరులో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ సభా వేదికలో ఆర్డీవో అనూష,డి ఎల్ డి ఓ వాణి లు చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ మేరకు ఎస్సీ బాలికల వసతి గృహంలో చదువుకుంటున్న పిల్లలకు అనునిత్యం అందుబాటులో ఉండి అన్ని సౌకర్యాలు విద్యార్థినిలకు కల్పించి,ఆయా విద్యార్థినిలకు ఆదర్శవంతంగా ఉంటూ పలు సలహాలు,సూచనలు అందజేస్తూ ఉండడంతో ఉషారాణి సేవలను ప్రభుత్వం గుర్తించి ప్రశంస పత్రంను అందజేశారు.ఈ ప్రశంసపత్రం అందుకోవడంతో హాస్టల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు ఉషారాణి కు అభినందనలు తెలిపారు.

## ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

మార్కాపురం జనవరి 26 ( శ్రీ చక్ర)మార్కాపురంమండలందరిమడుగులోని ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.వి.హెచ్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వెన్నా హనుమా రెడ్డి దేశ జాతీయజెండానుఎగురావేశారు.50లో భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి భారతదేశం సార్వభౌమ, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా మారిన రోజును స్మరించుకుంటు ఇది దేశానికి పూర్తిస్థాయి స్వయంప్రతిపత్తి లభించిన రోజు అని ఆయన అన్నారు.×దేశ స్వాతంత్రం కోసం అనంతరం పోరాడిన మహనీయులను గుర్తు చేసుకొన్నారు.రాజ్యాంగం అమల్లోకి రావడంతో భారతదేశం సార్వభౌమ,ప్రజాస్వామ్య గణతంత్ర గణతంత్ర దేశంగా భారతదేశం రూపొందిన విధానాన్ని వివరించారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.శంకర్ బాబు, కళాశాల డీన్ డాక్టర్. చంద్ర రేఖ ,డిప్లమాకళాశాలఇన్చార్జి వ రాధవి,ఫార్మసీ,న ర్సింగ్, వివిధవిభాగాల హెచ్.ఓ.డి లు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ విలువలు, హక్కులు కాపాడుకోవాలి:మంత్రి సుభాష్

## ఎమ్ పి పి స్కూల్ నందు ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.




మార్కాపురం జనవరి 26 (శ్రీ చక్ర)మార్కాపురం.... 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శివరాంపురం గ్రామం లో ఎమ్ పి పి పాఠశాల నందు ప్రధానోపాధ్యాయురాలు ఎమ్ పద్మా బాయి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పద్మాబాయి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రమశిక్షణగా మెలగాలని ఆకాంక్షించారు. భారత రాజ్యాంగం అందించిన హక్కుల ద్వారా ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా జీవించాలని అన్నారు 1959 లో రాజ్యాంగం అమలు లోకి వచ్చి భారతదేశ సర్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగంగా మారిన రోజునిబీ స్మరించుకొని ఇది దేశానికి పూర్తిస్థాయి స్వయం ప్రతిపత్తి అవలంబించిన రోజు అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డి.నాథ గురుబ్రహ్మం, ఎస్ ఎమ్ సి చైర్మన్ చిన్న ఆవులయ్య పాఠశాల ఉపాధ్యాయుని లక్ష్మీ శైలజ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్ జవహర్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న.. ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



పోలవరం జనవరి 26 (శ్రీ చక్ర) ఎస్సీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్ పుట్టినరోజు వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాజీ మంత్రి ఎస్సీ కమిషన్ చైర్మన్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కొవ్వూరు నియోజకవర్గం పరిధిలోగల పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసానికి చేరుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్‌చేసి నాయకులకు కార్యకర్తలకు పంచారు.

## సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ కు గవర్నర్ ప్రశంసలు ఫౌండేషన్ ద్వారా గవర్నర్ కు మోమెంటో అందజేత.



రామచంద్రపురం, జనవరి 26( శ్రీచక్ర)సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చే ప్రశంసలు అందుకున్నారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ భవన్లో జరిగిన "ఎ ట్ హోమ్" కార్యక్రమానికి విశిష్ట అతిథిగా వాసంశెట్టి సత్యం సోమవారం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ కు సత్యం వాసంశెట్టి పౌండేషన్ ద్వారా మెమంటో అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పీకర్ రఘురామకృష్ణనీ రాజు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి పి నారాయణ పలువురు మంత్రులను మర్యాదపూర్వకంగా కలిశారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా సమాజానికి అందిస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలకు గాను గవర్నర్ ఎట్ హోం కార్యక్రమానికి ఆహ్వానం అందడం తెలిసిన విషయమే. ఈ అరుదైన గౌరవంతో సమాజం పట్ల మరింత బాధ్యత పెరిగిందని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వ్యాఖ్యానించారు.

## ప్రజాసేవకు గుర్తింపుగా వికాష్‌కు జిల్లాస్థాయి సామాజిక సేవా అవార్డు.ఎంపీ ఉదయ శ్రీనివాస్ అభినందనలు.

రామచంద్రపురం, జనవరి 26 (శ్రీచక్ర)కాకినాడ జిల్లాలో సామాజిక సేవలలో ముందు ఉంటూ అందించిన సేవలకుగాను యువ సేవకుడు మద్దా వికాష్ కు 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని 2026 సంవత్సరంలో జిల్లా స్థాయి సామాజిక సేవ అవార్డు లభించింది. ఈ అవార్డును కాకినాడ జిల్లా ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భరత్ , జిల్లా ఎస్పీ లో చేతుల మీదుగా ప్రదానం చేశారు. వికాష్ ప్రస్తుతం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సామాజిక సంక్షేమం, ప్రజా సమస్యలపై చొరవతో నిర్వహించిన సేవలకు ఈ గుర్తింపు లభించినట్లు పేర్కొన్నారు ఈ సందర్భంగా కాకినాడ పార్లమెంట్ సభ్యులు ఉదయ శ్రీనివాస్ అవార్డు గ్రహీత వికాష్‌ను అభినందించారు. అలాగే తన సేవలకు ఎప్పటికప్పుడు ప్రోత్సాహం అందించినందుకు ఎంఎ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవార్డు మరింత బాధ్యతతో ప్రజాసేవ చేయడానికి ప్రేరణగా నిలుస్తుందని అవార్డు గ్రహీత మద్దా వికాష్ పేర్కొన్నారు.

### రాజ్యాంగ మార్గంలో నడవడమే నిజమైన దేశభక్తి
### రాజ్యాంగ గౌరవమే భారతదేశ ప్రతిష్ట



రామచంద్రపురం, జనవరి 26( శ్రీచక్ర)భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దాని బాటలో నడవడమే నిజమైన దేశభక్తి అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన చారిత్రక గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రామచంద్రపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ జాతీయ జెండాను ఆవిష్కరించి త్రివర్ణ పతాకానికి సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం అంటే అధికారానికి కాదు, బాధ్యతకు గుర్తు, హక్కులకు మాత్రమే కాదు, కర్తవ్యాలకు గుర్తు అని స్పష్టం చేశారు. ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగం భారత ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే మౌలిక విలువలను అందించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల రక్త త్యాగాల ఫలితంగానే నేడు భారతదేశం ప్రజాస్వామ్య గణతంత్రంగా వెలుగొందుతోందని, ఆ విలువలను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి ధర్మమని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, జాతీయ భావనను బలోపేతం చేయడంలో యువత కీలక పాత్ర పోషించాలి అని పిలుపునిచ్చారు .ప్రజాస్వామ్య పరిరక్షణలో, రాజ్యాంగ గౌరవంలో తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రజల హక్కుల కోసం రాజీ లేని పోరాటం కొనసాగిస్తుందని మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని జాతీయ స్ఫూర్తితో జరుపుకున్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు ప్రతీ ఒక్కరూ వెళ్లాలి

### రాజ్యంగ విలువలు హక్కులు కాపాడు కోవాలి
### రాజ్యాంగ గౌరవమే నిజమైన దేశభక్తి
### కాజులూరు ఎంపిడివో రాంబాబు

కాజులూరు, జనవరి 26( శ్రీచక్ర)భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దాని బాటలో నడవడమే నిజమైన దేశభక్తి అని కాజులూరు ఎంపీడీవో జె.రాంబాబు పేర్కొన్నారు. ఈవేరకు సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కాజులూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో రాంబాబు జాతీయ జెండాను ఆవిష్కరించి త్రివర్ణ పతాకానికి సెల్యూట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగం భారత ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే మౌలిక విలువలను అందించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల రక్త త్యాగాల ఫలితంగానే నేడు భారతదేశం ప్రజాస్వామ్య గణతంత్రంగా వెలుగొందుతోందని, ఆ విలువలను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి ధర్మమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల



అధికారులు,విద్యార్థులు పాల్గొని తదితరులు గణతంత్ర దినోత్సవాన్ని జాతీయ స్ఫూర్తితో జరుపుకున్నారు.

## దుర్గా ప్రసాద్ కు జిల్లా ఉత్తమ అవార్డు.పలువురు అభినందనలు



కాజులూరు, జనవరి 26( శ్రీచక్ర)కాకినాడ జిల్లా ఉత్తమ గ్రామ వ్యవసాయ సహాయకుడుగా ఓలేటి దుర్గా ప్రసాద్ కు 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని 2026 సంవత్సరంలో జిల్లా స్థాయి అవార్డు లభించింది. ఈ అవార్డును కాకినాడ జిల్లా ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భరత్ , జిల్లా ఎస్పీ , జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. దుర్గా ప్రసాద్ ప్రస్తుతం కాజులూరు మండలం టి.మామిడాడ రైతు సేవా కేంద్రాలో వ్యవసాయ సహాయకులు గా పనిచేస్తున్నారు. ప్రసాద్ విధినిర్వహణలో అక్కడ రైతులకు చేసిన సేవలకు ఈ గుర్తింపు లభించినట్లు పేర్కొన్నారు .ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ ని కాజులూరు వ్యవసాయ అధికారి వి అశోక్,టి మామిడాడ ప్రజలు ,సహసర ఉద్యోగులు అవార్డు గ్రహీత దుర్గా ప్రసాద్ ని అభినందించారు. అలాగే తన సేవలను ప్రోత్సాహించిన అందరికీ ఈసంధర్భంగా దుర్గా ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా ఉత్తమ అవార్డు అందుకున్న గొల్లపాలెం ఎస్ఐ మోహన్ కుమార్.పలువురు ప్రశంసలు అభినందనలు



కాజులూరు, జనవరి 26( శ్రీచక్ర)గొల్లపాలెం సబ్ ఇన్స్పెక్టర్ ఎం.మోహన్ కుమార్ కు జిల్లా ఉత్తమ అధికారిగా 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని 2026 సంవత్సరంలో జిల్లా స్థాయి అవార్డు లభించింది. ఈ అవార్డును కాకినాడ జిల్లా ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భరత్ , జిల్లా ఎస్పీ , ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. మోహన్ కుమార్ ప్రస్తుతం కాజులూరు మండలం గొల్లపాలెం ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్నారు. ఎస్ ఐ మోహన్ కుమార్ విధినిర్వహణలో కాజులూరు మండలంలో ఆయన చేసిన సేవలకు ఈ గుర్తింపు లభించినట్లు పేర్కొన్నారు .ఈ సందర్భంగా కాజులూరు మండల ప్రజాప్రతినిధులు, అధికారులు,ప్రజలు ,సహసర ఉద్యోగులు అవార్డు గ్రహీత మోహన్ కుమార్ ని అభినందించారు. అలాగే తన సేవలను ప్రోత్సాహించిన అందరికీ ఈసంధర్భంగా ఎస్ఐ మోహన్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మోడరన్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

## 300 అడుగులు జాతీయ పతాకంతో విద్యార్థులు ర్యాలీ





రామచంద్రపురం, జనవరి 26( శ్రీచక్ర) రామచంద్రపురం పట్టణం మోడరన్ విద్యాసంస్థలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జి.వి రావు జాతీయ పతకాన్ని ఎగురవేశారు. అనంతరం జివి రావు మాట్లాడుతూ.... బంకించంద్ర చటర్జీ రాసిన వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 150 మంది స్టూడెంట్స్ చేతబూనిన 300 అడుగుల జాతీయ పతాకాన్ని పురవీధులలో ఎగురవేసినట్లు పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని నేటి యువత మన దేశాన్ని అగ్రగామిగా నిలపాలని విద్యార్థులకు అయన పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశం మనదని రావు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మోడరన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగ గౌరవానికి ప్రతీక

### మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ
### భారత ప్రజాస్వామ్య బలానికి నిదర్శనం ఈ వేడుక : డా. చప్పిడి

రామచంద్రపురం, జనవరి 26( శ్రీచక్ర) ప్రజాస్వామ్య బలానికి గణతంత్ర దినోత్సవం నిదర్శన మని అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఈమేరకు సోమవారం కాకినాడ జిల్లా స్థానిక గాంధీనగర్ గాంధీ పార్కు నందు గాంధీపార్క్ ఫిట్నెస్ వాకర్స్ అసోసియేషన్ ఆనందలహరి కుటుంబం, అసోసియేషన్ ఆఫ్అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ అధ్యక్షతన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ మున్సిపల్ కమిషనర్ ఎస్ సత్యనారాయణ, విశిష్ట అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డా:చప్పిడి వెంకటేశ్వరరావు, గౌరవ అతిధులుగా అలయన్స్ క్లబ్స్ జిల్లా 106 గవర్నర్ అలై పెంకే గోవిందరాజు, అలయన్స్ క్లబ్స్ సౌత్ మల్టిపుల్ ట్రెజరర్ వనుం శ్రీనివాసరావు, స్వాతి హెల్పింగ్ హాండ్స్ క్లబ్ అధ్యక్షులు ఎస్ ఎల్ సి సి మెంబర్ అలై మద్దా వికాష్, బిజెపి సీనియర్ నాయకులు కవికొండల భీమశేఖర్, 41 వ వార్డు టిడిపి కో ఇంచార్జ్ మైలపల్లి విద్యాసాగర్, మాజీ కార్పొరేటర్ గోడి వెంకట్ సత్యవతి, పైడా శంకరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారతదేశం ముందుందని ప్రతి రంగంలో కూడా మన దేశం ఎంతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఈరోజు అంతరిక్ష పరిశోధనలో మన దేశం ఎన్నో విజయవంతమైన పరిశోధనలు చేస్తుందని, అలాగే రక్షణ రంగంలో మన దేశం ఎంతో పటిష్టంగా ఉంది అని ప్రపంచ నలుమూలల ఉన్న భారతీయులందరూ గర్వించే రోజు అని అన్నారు . డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ప్రతి భారతీయుడు బాధ్యతగా మెలగాలి అని దేశభక్తితో పాటు సామాజిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సమాజం పట్ల బాధ్యతగా ఉంటూ చిన్ననాటి నుండే తమ పిల్లలకు దేశ నాయకులు యొక్క గొప్పతనాన్ని, స్వాతంత్ర్యం కోసం పోరాడిన తీరును తెలియజేసి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి కమిషనర్ ఎస్ సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు అనంతరం ఆనందలహరి గాయని గాయకులచే దేశభక్తి గీతాలను ఆలపించారు ఈ కార్యక్రమంలో చిన్నారులు ఎన్సిసి విద్యార్థులచే వందేమాతరం నినాదంతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు, విద్యార్థులకు, సందర్శకులకు స్వాతి హెల్పింగ్ హాండ్స్ డా. చప్పిడి వెంకటేశ్వరరావు, జోగమని, బి ప్రవీణ్ టి,టిఫిన్స్ ఏర్పాటు చేయడం జరిగింది, కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మోహన్స్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించి రక్త పరీక్షలను ఉచితంగా చేయడం జరిగింది అలాగే పార్థ డెంటల్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మిలిటరీ వెంకటేశ్వరరావు, అసోసియేషన్ కార్యదర్శి కలిదిండి శ్రీనివాస్, బండి సుజాత, మోనా, డి సి ఎస్ అలై పెంకె శివకుమార్, క్లబ్ కార్యదర్శి అలై నీలపాల శ్రీనివాస్, కోశాధికారి అలై కొత్త మెహర్ శ్రీరాములు, డిసి అలై వనుం ఉపేంద్రనాథ్,ఆనందలహరి టీమ్ ప్రియ, దేవంత్, లావణ్య, ఆకుల శ్రీనివాస్, శ్రీధర్, బంటి,సిహెచ్ గణేష్, మారయ్య (మిలిటరీ ), ఇంజనీర్ ప్రసాద్, రామలింగేశ్వర రైస్ మిల్స్ రెడ్డి కూటమి నాయకులు, అసోసియేషన్ సభ్యులు క్లబ్ సభ్యులు, విద్యార్థులు చిన్నారులు పాల్గొన్నారు.



## బీన్స్ తింటే కలిగే ప్రయోజనాలు ఏంటో తెలుసా?



బీన్స్ లో ప్రొటీన్, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేసే మంచి ఆహారం. అందుకే వీటిని 'సూపర్ ఫుడ్' అని కూడా పిలుస్తారు. బీన్స్ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రక్తంలో చక్కెరను కంట్రోల్ చేయడంలో సహాయపడతాయి.

**బరువు తగ్గడానికి సహకరిస్తాయి:** బీన్స్‌లో పీచు పదార్థం ఎక్కువగా ఉండటంవల్లవీటిని తిన్నపుడుకడుపునిండుగాఅనిపిస్తుంది. దీనివల్లచిరుతిళు తినాలనే కోరిక తగ్గుతుంది. తద్వారా బరువు అదుపులో ఉంటుంది.

మధుమేహం నియంత్రణ: బీన్స్ లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అంటే వీటిని తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలో ఒక్కసారిగా పెరగవు. డయాబెటీస్ ఉన్నవారికి ఇది చాలా మంచి ఆహారం.

**గుండె ఆరోగ్యం:** బీన్స్ రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో సహాయపడతాయి. దీనివల్ల రక్తపోటు అదుపులో ఉండి, గుండె జబ్బుల ప్రమాదం తగ్గిస్తుంది.

**క్యాన్సర్ నిరోధకం:** వీటిలోఉండేయాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలోని కణాలను దెబ్బతినకుండాకాపాడతాయి. ముఖ్యంగాకొలొరెక్టల్(పేగు) క్యాన్సర్ వంటివ్యాధులురాకుండాఅడ్డుకుంటాయనిపరిశోధకులు చెబుతున్నారు

**మెదడు చురుకుదనం:** బీన్స్‌లో ఉండే బి-విటమిన్లు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. ఇవి జ్ఞాపకశక్తిని పెంచడానికి, అల్జీమర్స్ వంటి సమస్యలు రాకుండా అడ్డుకుంటాయి.

**చర్మం,జుట్టుఆరోగ్యం:** వీటిలోఉండేజింక్,బయోటిన్ చర్మం కాంతివంతంగా ఉండటానికి, జుట్టు దృఢంగా పెరగడానికి సహాయపడతా యి. మొటిమల సమస్యను కూడా దూరం చేస్తుంది.

**శరీరంలోని వాపులను తగ్గిస్తాయి:** బీన్స్‌లో ఉండే ఫ్లేవనాయిడ్స్ శరీరంలో అంతర్గత వాపులను తగ్గస్తాయి. తద్వారా కీళ్ల నొప్పులు, ఇతర దీర్ఘకాలిక నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

# ఇంగువతో ప్రయోజనం ఏమిటి?



**ఏడాది పొడుగునా లభించినా గోబీ పువ్వు (క్యాలీఫ్లవర్) శీతాకాలంలో తాజాగా, చౌకగా లభిస్తుంది. క్యాలీఫ్లవర్లో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి మలబద్ధకం తగ్గుతుంది. ఇందులో విటమిన్ సి మంచి మోతాదులో ఉండి రోగనిరోధక శక్తిని పెంచుతుంది.ఇంగువతో ప్రయోజనం ఏమిటి?వంటకాల్లో కొద్దిగా వాడే ఇంగువ ఆరోగ్యానికి ఎలాంటి ప్రయోజనాలు కలిగిస్తుంది? దీన్ని ఎక్కువగా వాడితే ప్రమాదమా?**

ఫెరులా అసాఫోటిడా అనే మొక్క వేళ్ళ దగ్గర తీసే జిగురు నుండి ఇంగువ తయారవుతుంది. దీనిని వంటకాల్లో మితంగా వాడడం ఆరోగ్యానికి ప్రయోజనకరం. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచి ఉబ్బరం, గ్యాస్, అజీర్తిని తగ్గిస్తుంది. పప్పులు లాంటివి అరిగేందుకు, కష్టమైన ఆహారాలను జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ఇంగువలో ఉన్న యాంటీ- ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ-వైరల్ పదార్థాలు శ్వాసకోశ సమస్యలు, నొప్పులు, రక్తపోటు, మానసిక ఒత్తిడిని తగ్గించడంలో ఉపయోగకరంగా ఉంటాయి. అదనంగా, యాంటీఆక్సిడెంట్, యాంటీమైక్రోబియల్ గుణాల కారణంగా శరీర రోగనిరోధకశక్తి మెరుగుపడుతుంది. కొన్ని రకాల క్యాన్సర్ కణాల పెరుగుదలను ఎదుర్కొనేందుకు కూడా ఉపయోగపడుతుంది. అయినప్పటికీ, ఇంగువను తగిన మోతాదులో మాత్రమే వాడాలి, ఎక్కువగా తీసుకుంటే పేగు సమస్యలు, తలనొప్పి, వికారం లాంటి సమస్యలు తలెత్తవచ్చు, ముఖ్యంగా గర్భిణులు లేదా ఇతర అనారోగ్య సమస్యలున్నవారు వైద్య సలహా తీసుకోవాలి. చలికాలంలో నిలువ పచ్చళ్లు నోటికి చాలా రుచిగా అనిపిస్తాయి. ఎండాకాలంలో అయితే అవి వేడి చేస్తాయేమో అన్న భయం ఉంటుంది. అలాంటప్పుడు చలికాలంలో రోజూ నిలువ పచ్ఛళ్లు తినడం పరవాలేదా? చలికాలంలో నిలువ పచ్చళ్లు లేదా ఊరగాయలు నోటికి చాలా రుచిగా అనిపించడం సహజమే. కొన్ని రకాల కాయలు ఎక్కువ కాలం నిల్వ ఉండడానికి ఊరగాయలు పెడతారు. ఊరగాయల్లో ఉప్పు, నూనె, కారంతో పాటుగా అల్లం, వెల్లుల్లి, ఆవపిండి, మెంతిపిండి వంటివి కూడా కలుపుతారు. సాధారణంగా ఆయా కాయల్లో ఉండే పోషకవిలువలలో మొత్తం కాకపోయినా కొంతైన ఊరగాయల్లో కూడా ఉంటాయి. కొద్ది మోతాదులో ఊరగాయలు తీసుకుంటే వాటిలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు మనకందటమే కాక జీర్ణాశయ ఆరోగ్యానికి కూడా ఇవి ఉపయోగపడతాయి. కానీ, అధిక మొత్తంలో ఉప్పు, కారం ఉండడం వల్ల ఊరగాయలు ఎక్కువగా అన్నంలో కలుపుకు తినాల్సిన అవసరం ఉంటుంది. దీనివల్ల అవసరానికి మించి అన్నం తింటాం. అంతే కాకుండా ఊరగాయ ఎక్కువ తినేవారు మామూలు కాయగూరలు, ఆకుకూరలు మొదలైనవి తక్కువ తినడం వల్ల ఆరోగ్యానికి ఇబ్బంది. అధిక రక్తపోటు ఉన్న వారు ఊరగాయలకు దూరంగా ఉండడం ఉత్తమం. ఊర గాయలకు ప్రత్యామ్నాయంగా చట్నీలు లేదా రోటి పచ్చళ్ళ విషయానికొస్తే, ఉప్పు, కారం తక్కువగా వేసి తక్కువ నూనెతో తాలింపు వేసినవైతే రోటి పచ్చళ్ళు కూడా కూరల్లాగే ఆరోగ్యకరమైనవి. అయితే తినే మోతాదును నియంత్రించు కోకపోతే అన్నం అధికంగా తీసుకొనే అవకాశం ఉంది. ఈ ఊరగాయలు, చట్నీలను అన్నంతో తినడం కాకుండా కూరల తోనో, పప్పుతోనో, పెరుగులోనో నంజుకుని తింటే, అన్నం అధికంగా తీసుకొనే పని తప్పుతుంది. కొన్ని రకాల చట్నీలైతే చపాతీల్లోనూ, జామ్ బదులుగా బ్రెడ్ పైన రాసి శాండ్విచ్ చేసుకోడానికి వాడుకోవచ్చు. ఏడాది పొడుగునా లభించినా గోబీ పువ్వు (క్యాలీఫ్లవర్) శీతాకాలంలో తాజాగా, చౌకగా లభిస్తుంది. క్యాలీఫ్లవర్లో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి మలబద్ధకం తగ్గుతుంది. ఇందులో విటమిన్ సి మంచి మోతాదులో ఉండి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. గోబీలో ఉన్నయాంటీఆక్సిడెంట్లు శరీరంలోని వాపును తగ్గించి కణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఫోలేట్, విటమిన్ బి6 వంటి పోషకాలు నరాల ఆరోగ్యానికి సహాయపడతాయి. తక్కువ క్యాలరీలు ఉండటం వల్ల బరువు నియంత్రణకు గోబీ మంచి ఎంపిక. థైరాయిడ్ సమస్య ఉన్నవారు కూడా గోబీ తినేందుకు సంకోచించాల్సిన అవసరం లేదు, కానీ బాగా వండిన తర్వాత మాత్రమే తీసుకోవాలి. పచ్చి గోబీని తినకపోవడం మంచిది. క్యాలీఫ్లవర్లో క్యాలరీలు చాలా తక్కువ ఉండడం వల్లబరువునియంత్రణలోఉంచేందుకుఇదిచక్కటి ఆహారం. వీలున్నంత వరకు ఆవిరిపై ఉడికించి లేదా తక్కువ నూనె వేసి వండిన కూరగానే గోబీ తీసుకోవడం మంచిది. డీప్ ఫ్రై చేసిన క్యాలీఫ్లవర్ 65, మంచూరియా, బజ్జి లాంటివి రుచిగా ఉన్నా, ఆరోగ్యప్రయోజనాలు ఉండవు.

**కేంద్ర బడ్జెట్ దగ్గర పడుతోంది. ఇందుకు మరికొద్ది రోజులే సమయం ఉంది. ఆదివారమైనా సరే.. ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సిద్ధమయ్యారు. దీంతో ఎప్పటిలానే...పన్నుల తగ్గింపుపైనే ఆశలు..కేంద్ర బడ్జెట్ దగ్గర పడుతోంది. ఇందుకు మరికొద్ది రోజులే సమయం ఉంది. ఆదివారమైనా సరే.. ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సిద్ధమయ్యారు. దీంతో ఎప్పటిలానే వచ్చే కేంద్ర బడ్జెట్‌పైనా మదుపరులు చాలా ఆశలు పెట్టుకున్నారు. ఆ ఆశలు ఏంటో తెలుసుకుందాం.**




**ద్రవ్య స్థిరీకరణ :** ద్రవ్య స్థిరీకరణ ఎంత బలంగా ఉంటే దేశ ఆర్థిక వ్యవస్థ, క్యాపిటల్ మార్కెట్లకు అంత మంచిది. దాంతో దేశ, విదేశీ మదుపరులకు మన ఆర్థిక వ్యవస్థపై నమ్మకం పెరిగి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించవచ్చు. అంతర్జాతీయ పరపతి రేటింగ్ సంస్థలూ మన దేశ పరపతి రేటింగ్‌నూ పెంచే అవకాశం ఏర్పడుతుంది. డాలర్‌తో సహా ప్రధాన కరెన్సీలతో రూపాయి మారకం రేటు పుంజుకుంటుంది. గత ఆర్థిక సంవత్సరం (2024-25) జీడీపీలో ద్రవ్య లోటు 4.8 శాతంగా నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) దాన్ని 4.4 శాతం వద్ద కట్టడి చేస్తామని నిర్మలా సీతారామన్ గత ఏడాది ఫిబ్రవరిలో బడ్జెట్ ప్రవేశపెడుతూ చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) దీన్ని 4.2 లేదా 4.3 శాతానికి తగ్గించే అవకాశం ఉందని భావిస్తున్నారు. అలాగే ప్రస్తుతం జీడీపీలో 58 శాతం వరకు ఉన్న కేంద్ర ప్రభుత్వ రుణ భారాన్నీ 2031 మార్చి నాటికి 50 శాతానికి కుదిస్తామని ప్రకటించారు. ఈ రెండింటికి సంబంధించి వచ్చే కేంద్ర బడ్జెట్‌లో సానుకూల ప్రకటనలు ఉంటే క్యాపిటల్ మార్కెట్‌కు పెద్ద బూస్ట్ లభించినట్టే.

**పెట్టుబడులు :** ద్రవ్య లోటు, రుణ భారాన్ని కట్టడి చేయడం ఎంత ముఖ్యమో, ఆర్థిక వ్యవస్థకు పెట్టుబడులూ అంతే ముఖ్యం. ఎన్ని రాయితీలు ఇచ్చినా కొవిడ్ తర్వాత ప్రైవేట్ పెట్టుబడులు పెరగడం లేదు. ఐటీ, డేటా సెంటర్లు, జీసీసీలు, స్టార్టప్స్‌లో తప్ప.. ఇతర రంగాల్లో పెద్దగా ప్రైవేట్ పెట్టుబడులు లేవు. నిజం చెప్పాలంటే ప్రభుత్వ పెట్టుబడులే గత కొద్ది సంవత్సరాలుగా మన ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపిస్తున్నాయి. వచ్చే కేంద్ర బడ్జెట్‌లోనూ మౌలిక, రక్షణ, విద్యుత్, తయారీ రంగాలకు ప్రభుత్వం పెద్దఎత్తున కేటాయింపులు చేసే అవకాశం ఉందని మదుపరుల అంచనా.

**ఇన్‌ఫ్రా, ఉద్యోగాల కల్పన :** సరైన మౌలిక సదుపాయాలు లేకుండా ఏ దేశ ఆర్థిక వ్యవస్థా అభివృద్ధి చెందలేదు. చైనా, కొరియా దేశాల అభివృద్ధికి అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలే కారణం. దాంతో దేశ, విదేశీ పెట్టుబడులు వెల్లువెత్తి, ఉద్యోగ అవకాశాలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగి ఆ దేశాలు ప్రధాన ఆర్థిక శక్తులుగా ఎదిగాయి. మన దేశం ఈ విషయంలో ఇటీవల కొద్దిగా ముందంజ వేసినా ఇంకా కుంటి నడక నడుస్తోంది. ఈ సమస్యను అధిగమించేందుకు వచ్చే కేంద్ర బడ్జెట్‌లో మౌలిక సదుపాయాల రంగానికి ఆర్థిక మంత్రి మరిన్ని నిధులు కేటాయించాలని మదుపరుల ఆశ. ఇందుకోసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వె?స్టమెంట్ ట్రస్ట్లు (ఇన్విట్స్)కు ప్రత్యేక పన్ను రాయితీలు ఇవ్వాలని కోరుతున్నారు. బడ్జెట్‌లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తే అది పరోక్షంగా సిమెంట్, స్టీల్, భవన నిర్మాణ సామాగ్రి తయారీ కంపెనీలకూ మేలు చేస్తుంది.

**పెట్టుబడుల వ్యూహం :** బడ్జెట్ తేదీ దగ్గర పడే కొద్దీ స్టాక్ మార్కెట్ తీవ్ర ఆటుపోట్లకు లోనవుతోంది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు మదుపరులు దీర్ఘకాలిక డిఫెన్సివ్ వ్యూహాన్ని అనుసరించడం మంచిది. ప్రస్తుత మార్కెట్ ఆటుపోట్లతో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ వంటి అనేక లార్జ్ క్యాప్ ప్రైవేట్ బ్యాంకులు, ఎంపిక చేసిన కొన్ని ప్రభుత్వ రంగ సంస్థల (పీఎ?సయూ) షేర్లు ఆకర్షణీయమైన ధరల్లో లభిస్తున్నాయి. కొద్దిపాటి నష్ట భయాన్ని (రిస్క్) భరించగలిగే మదుపరులు ఈ షేర్లపై ఒక కన్నేయవచ్చు. ఇందులో అనేక పీఎ?సయూలు దాదాపు బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డీ) వడ్డీకి సమానమైన స్థాయిలో డివిడెండ్ చెల్లించే కంపెనీలు. రిటైల్ మదుపరులు ప్రస్తుత మార్కెట్ దిద్దుబాటును ఇలాంటి షేర్ల కొనుగోలుకు ఉపయోగించుకోవడం మంచిది.

**పెట్టుబడుల ఉపసంహరణ:** ప్రభుత్వ రంగ సంస్థల (పీఎ?సయూ) పెట్టుబడుల ఉపసంహరణపై వచ్చే కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి చేసే ప్రకటన కోసం రిటైల్ మదుపరులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.47,000 కోట్లు లక్ష్యంగా నిర్ణయించినా ఇప్పటి వరకు రూ.10,000 కోట్లు కూడా వసూలు కాలేదు. ఈ పెట్టుబడుల ఉపసంహరణ ఎంత భారీగా ఉంటే ప్రభుత్వ రుణ సేకరణ అంతగా తగ్గి.. ఆర్థిక వ్యవస్థలో నిధుల లభ్యత అంతగా పెరుగుతుంది. ఆ ప్రభావం క్యాపిటల్ మార్కెట్‌పైనా కనిపిస్తుంది. వచ్చే ఆర్థిక సంవత్సరం కనీసం రూ.50,000 కోట్ల నుంచి రూ.60,000 కోట్లయినా ఈ పద్దు ద్వారా సేకరించేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోవాలని మదుపరులు కోరుతున్నారు.

**పన్నుల హేతుబద్ధీకరణ:** మదుపరులు మూలధన లాభాల పన్ను, ఆదాయ పన్నుల విధింపులో స్థిరత్వం కోరుకుంటున్నారు. 2024-25 బడ్జెట్‌లో క్యాపిటల్ మార్కెట్లో వచ్చే దీర్ఘకాలిక మూలధన లాభాల (ఎల్‌టీసీజీ) పై 12.5 శాతం పన్ను విధించారు. అప్పటి వరకు ఏడాదికి మించి ఉంచుకుని అమ్మే లిస్టెడ్ కంపెనీల షేర్లు, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ పథకాల యూనిట్లు అమ్మగా వచ్చిన లాభాలకు పూర్తి పన్ను మినహాయింపు ఉండేది. ఏడాది లోపు అమ్ముకుంటే వచ్చే స్వల్ప కాలిక మూలధన లాభాల (ఎ?సటీసీజీ) పై మాత్రమే 12.5 శాతం ఉండేది. ఇప్పుడు దీర్ఘకాలిక మూలధన లాభాలపై 12.5 శాతం, స్వల్పకాలిక మూలధన లాభాలపై 20 శాతం చొప్పున పన్ను విధిస్తున్నారు. దీర్ఘకాలిక లాభాల పన్ను మినయింపు పరిమితిని గత బడ్జెట్ (2025-26) లో రూ.లక్ష నుంచి రూ.1.25 లక్షలకు మాత్రమే పెంచారు. ఈ కొద్దిపాటి మినహాయింపు పెంపు మదుపరులకు పెద్దగా రుచించలేదు. కనీసం వచ్చే కేంద్ర బడ్జెట్‌లోనైనా ఎల్‌టీసీజీని హేతుబద్ధం చేసి రిటైల్ మదుపరులకు ఇచ్చే మినహాయింపు పరిమితిని రూ.2 లక్షలకు పెంచాలని కోరుతున్నారు.




ఇటీవలి కాలంలో ఆరోగ్యకరమైన ఆహారంగా పుట్టగొడుగులకు ఆదరణ పెరిగింది. ఇవి తేలికగా జీర్ణమవుతాయి, రుచిగా ఉంటాయి. ప్రోటీన్, విటమిన్లు ఎక్కువగా ఉంటాయి. సూప్, కూర, పిజ్జా, సలాడ్... ఇలా ఎన్నో రకాలుగా పుట్టగొడుగులను వంటల్లో వాడుతారు. అయినా కొంతమంది మాత్రం పుట్టగొడుగులు తింటే అలర్జీ వస్తుందని చెబుతుంటారు. అయితే ఎందుకు ఇలా జరుగుతుంది? ఎవరు పుట్టగొడుగులకు దూరంగా ఉండాలనే వివరాలను పరిశీలిస్తే...

**పుట్టగొడుగులు తింటే అలెర్జీ వస్తుందా?** ఫుడ్ అలర్జీ ఉన్నవారు, రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్నవారు, చర్మం చాలా సున్నితంగా ఉండేవారికి పుట్టగొడుగుల వల్ల అలర్జీ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఆరోగ్య నిపుణుల ప్రకారం.. పుట్టగొడుగుల్లో ఉండే కొన్ని ప్రోటీన్లు ఫంగస్ అలర్జీలతో సంబంధం కలిగి ఉంటాయి. సున్నితమైన వ్యక్తులు పుట్టగొడుగులు తిన్నప్పుడు, వారి శరీర రోగనిరోధక వ్యవస్థ.. వాటిని హానికరమైనవిగా భావిస్తుంది. అప్పుడు హిస్టామిన్ వంటి రసాయనాలు విడుదలవుతాయి. దీని వల్ల దురద, చర్మంపై దద్దుర్లు, వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి అలర్జీ లక్షణాలు కనిపిస్తాయి. పండించిన పుట్టగొడుగులు, అడవుల్లో దొరికే పుట్టగొడుగులు రెండూ అలర్జీకి కారణమయ్యే ప్రోటీన్లను కలిగి ఉంటాయి. అయితే అడవి పుట్టగొడుగుల్లో ఇవి ఎక్కువగా ఉండే అవకాశముంటుంది. అలాగే ఫుడ్ అలర్జీ ఉన్నవారు పుట్టగొడుగులు తింటే అలర్జీ వచ్చే ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది.

**వీళ్లు పుట్టగొడుగులు తినకూడదు?:** పుట్టగొడుగులు లేదా ఇతర ఫంగస్ పదార్థాలకు అలర్జీ ఉన్నవారు వీటిని పూర్తి దూరంగా ఉంచాలి. లేకపోతే చర్మ దద్దుర్లు, దురద, వాపు, శ్వాస సమస్యలు రావచ్చు. మధుమేహం ఉన్నవారు లేదా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిలో పుట్టగొడుగులు.. ఇన్ఫెక్షన్‌లు లేదా అలర్జీ సమస్యలను పెంచవచ్చు. గ్యాస్, మలబద్ధకం, అజీర్ణం లాంటి సమస్యలు ఉన్నవారు పుట్టగొడుగులు ఎక్కువగా తింటే ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంది. గర్భధారణ సమయంలో లేదా పాలిచ్చే సమయంలో పుట్టగొడుగులు తినకుండా ఉండటం మంచిదని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## ఆరు నెలలు కూడా ఆడలేనన్నారు.. పదేళ్లు పూర్తి చేసుకున్నా: బుమ్రా





గువాహటి వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20లో టీమిండియా 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపులో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 3 వికెట్లు తీసి కీలక పాత్ర పోషించాడు. కివీస్ బ్యాటర్లకు తన బంతితో చెమటలు పట్టించాడు. కాగా రెండు మ్యాచులు మిగిలి ఉండగానే టీ20 సిరీస్‌ను టీమిండియా సొంతం చేసుకుంది. బుమ్రా మూడు వికెట్ల ప్రదర్శనకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు కూడా దక్కింది. ఈ నేపథ్యంలో బుమ్రా(ఏజీబజూతీతిబి ఃబీఎతీజీష్ట్ర) గతంలో తనపై వచ్చిన విమర్శలపై స్పందించాడు.'అంతర్జాతీయ క్రికెట్‌లో పదేళ్లు పూర్తి చేసుకోవడం గొప్ప అనుభూతిని ఇస్తోంది. చిన్నప్పుడు భారత్ తరఫున ఒక్క మ్యాచ్ అయినా ఆడాలని కలలు కనేవాడిని. కానీ పదేళ్ల నుంచి క్రికెట్ ఆడుతుండటం చాలా సంతోషానిస్తోంది. నేను ఆల్‌రౌండర్‌ను కాదు. ఫాస్ట్ బౌలర్ మాత్రమే. గాయాలు, విమర్శలు.. ఇలా ఎన్నో దాటుకుని ఈ స్థాయి వరకు వచ్చాను. నేను క్రికెట్ ఆడటం మొదలుపెట్టినప్పుడు నా వినూత్నమైన బౌలింగ్ శైలిని చూసి నేను ఆరు నెలలు కూడా ఆటలో కొనసాగలేనని విమర్శించారు. కానీ దేశం తరఫున దశాబ్దపు కాలంగా ఆడుతున్నందుకు గర్వపడుతున్నాను. ఇది నా కెరీర్‌లో గొప్ప మైలురాయి. ఈ ప్రయాణం మరింత కాలం కొనసాగుతుందని ఆశిస్తున్నా' అని బుమ్రా భావోద్వేగానికి గురయ్యాడు.'ఈ మ్యాచులో నేను బౌలింగ్ చేయడానికి రాకముందు హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్య ఎలా బౌలింగ్ చేశారో, పిచ్ ఎలా స్పందిస్తుందో అని జాగ్రత్తగా గమనించాను. నేనుబౌలింగ్‌చేయడానికివచ్చినప్పుడుబంతి కాస్తపాతబడింది. సాధారణంగా వైట్ బాల్ ఎక్కువ సేపు స్వింగ్ కాదు. దాంతో ఈ పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు నేను చేయగలిగినదంతా చేయడానికి ప్రయత్నించాను. అది బాగా కలిసొచ్చింది. నేను జట్టు విజయాల్లో భాగమవుతున్నందుకు సంతోషంగా ఉంది. మ్యాచ్ చివరిలో బౌలింగ్ చేయమన్నా.. కొత్త బంతి, పాత బంతితో ఎప్పుడూ ఎక్కడ బౌలింగ్ చేయడానికైనా నేను సిద్ధంగా ఉన్నా. ఆసియా కప్‌లో కూడా నేను భిన్నమైన వాతావరణంలో బౌలింగ్ చేశాను. జట్టు అవసరాలకు తగ్గట్లు బౌలింగ్ చేయడం ముఖ్యం. నేను దానికి సిద్ధంగా ఉన్నా' అని బుమ్రా వెల్లడించాడు.


## ప్రపంచ కప్ నాటికి స్టార్ ప్లేయర్‌కు పూర్తి ఫిట్‌నెస్!



టీ20 ప్రపంచ కప్ 2026కు ముందు టీమిండియా అభిమానులకు గుడ్ న్యూస్. అనూహ్యంగా సర్జరీ వల్ల జట్టుకు దూరమైన స్టార్ ప్లేయర్ తిలక్ వర్మ న్యూజిలాండ్‌తో చివరి టీ20 నాటికి పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తాడనే వార్తలు వస్తున్నాయి. టీ20 వరల్డ్ కప్ 2026కు తిలక్ అందుబాటులో ఉంటాడని తెలుస్తోంది. అయితే టీమిండియా యాజమాన్యం అతడిని న్యూజిలాండ్‌తో చివరి టీ20లో ఆడించడం కంటే.. నేనుగా ప్రపంచ కప్‌లోనే ఆడించడానికి ప్రాధాన్యం ఇస్తోంది. ప్రస్తుతం తిలక్‌వర్మ బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తీవ్రంగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో వరుసగా మూడు టీ20ల్లో విఫలమైన సంజు శాంసన్‌కు మరో అవకాశం దక్కనుంది. ప్రస్తుతం సంజూ.. ఇషాన్ కిషన్ నుంచి తీవ్రమైన పోటీ ఎదుర్కొంటున్నాడు. అయితే ఆసియా కప్‌లో మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన.. అతడి ఫామ్ పరిగణనలోకి తీసుకుంటే తిలక్ స్థానానికి ఎలా ఢోకా లేదు. అయితే తిలక్ వర్మ తిరిగి జట్టులోకి చేరితే సంజూ శాంసన్‌పై వేటు పడక తప్పదని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు వడోదర వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో పక్కటెముకల గాయానికి గురైన వాషింగ్టన్ సుందర్ రెండు వన్డేలు, టీ20 సిరీస్‌కు దూరమైన విషయం తెలిసిందే. అతడికి మరో రెండు వారాల విశ్రాంతి అవసరమని బీసీసీఐ వర్గాల సమాచారం. అయితే టీ20 వరల్డ్ కప్ జట్టులోకి వాషీని తీసుకుంటారా? లేదా రిప్లేస్‌మెంట్‌కు వెళతారా? అనే విషయమై సీనియర్ సెలక్షన్ కమిటీ, టీమ్ మేనేజ్‌మెంట్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. టీ20 వరల్డ్ కప్ 2026 ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న విషయం తెలిసిందే.

## ఆ విషయంలో సంజుకి టీమ్ మేనేజ్‌మెంట్ భరోసా ఇవ్వాలి: అజింక్య రహానే





టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ పేలవ ప్రదర్శన కనబరుస్తున్నాడు. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి మూడు టీ20ల్లో 10, 6, 0 పరుగులతో సంజు తీవ్రంగా నిరాశపర్చాడు. ముఖ్యంగా గువాహటి మ్యాచులో డకౌటయ్యాడు. పేలవ ఫామ్‌తో టీ20 జట్టుకు దూరమైన శుభ్‌మన్ గిల్ స్థానంలో సంజు శాంసన్ తుది జట్టులో చోటు దక్కించుకున్నాడు. అయితే సంజు కూడా పరుగులు చేయడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాడు. ఈ నేపథ్యంలో టీమిండియా సీనియర్ క్రికెటర్ అజింక్య రహానే అతడికి పలు కీలక సూచనలు చేశాడు.'సంజు శాంసన్ కు టీమ్ మేనేజ్‌మెంట్, కెప్టెన్, కోచ్ వెన్నుదన్నుగా నిలవాలి. ప్రపంచ కప్‌లో నువ్వు ఆడబోతున్నావ్ అని అతడికి ధైర్యమివ్వాలి. జట్టులో స్థానం గురించి ఆందోళన అవసరం లేదని భరోసా ఇవ్వాలి. మరో ఎండ్‌లో అభిషేక్ శర్మ లాంటి బ్యాటర్ వేగంగా పరుగులు చేస్తుంటే.. తానూ అలాగే రన్స్ సాధించాలని సంజు ఒత్తిడికి గురవుతున్నాడు. సంజు తన మీద తన సొంత ఆట తాను ఆడాలి' అని రహానే సూచించాడు .మరోవైపు ఇషాన్ కిషన్ నుంచి సంజుకి తీవ్రమైన పోటీ ఎదురవుతోంది. దేశవాళీల్లో అదరగొట్టి జాతీయ జట్టులోకి వచ్చిన ఇషాన్.. న్యూజిలాండ్‌తో సిరీస్‌లో అద్భుత ప్రదర్శనలు చేస్తున్నాడు. ప్రస్తుతం ఇషాన్.. తిలక్ వర్మ స్థానంలో వన్ డౌన్ బ్యాటర్‌గా బరిలోకి దిగుతున్నాడు. అతడు ఇప్పటి వరకు న్యూజిలాండ్‌తో మూడు టీ20ల్లో వరుసగా 8, 76, 28 పరుగులు చేశాడు.

## ప్రతిదాంట్లో మీ జోక్యం ఎందుకు?.. పీసీబీ ఛైర్మన్ నఖ్వీపై భజ్జీ ఫైర్






ఫిబ్రవరి 7 నుంచి టీ20 ప్రపంచ కప్ 2026 సమరం ప్రారంభం కానుంది. ఈ టోర్నీ నుంచి బంగ్లాదేశ్‌ను తప్పించి స్కాట్లాండ్‌ను రీప్లేస్ చేస్తున్నట్లు ఐసీసీ ఇటీవలే అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. బంగ్లా ఆటగాడు ముస్తాఫిజుర్ రెహమాన్‌ను ఐపీఎల్ 2026 నుంచి రిలీజ్ చేయడంపై తీవ్రంగా స్పందిస్తూ.. తాము కూడా భారత్‌లో ఆడేందుకు రాబోమని బీసీబీ తేల్చి చెప్పింది. దీనికి పాకిస్తాన్ కూడా మద్దతు ప్రకటించింది. అవసరమైతే తాము కూడా ఈ టోర్నీ నుంచి నిష్క్రమిస్తామని పీసీబీ ఛైర్మన్ నఖ్వీ వెల్లడించాడు. ఈ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన ఐసీసీ.. పీసీబీకి చురకలు అంటించడంతో వెనక్కి తగ్గి పాకిస్తాన్ జట్టును ప్రకటించింది. ఈ వివాదాల నడుమ టీమిండియా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్(ఊజీతీఎష్ట్రజీతీజీని ాతినిణష్ట్ర) నఖ్వీపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశాడు.'ఈ టోర్నీలో ఆడటం, ఆడకపోవడం అంతా బంగ్లాదేశ్ సమస్య.. పాకిస్తాన్‌ది కాదు. అవసరం లేని చోట ఎందుకు మీ జోక్యం? బంగ్లాదేశ్‌తో కలిసి భారత్‌పై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేశారు. ఇదంతా మురికి నీటిలో చేపలు పట్టే ప్రయత్నం అంటారు. టోర్నీ నుంచి తప్పుకునే ఆలోచనలు ఉన్నట్టు మీరు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నీరుగారిపోయాయి. ఇన్ని వివాదాల నడుమ నష్టపోయేది మాత్రం బంగ్లా ఆటగాళ్లే. ఓ ప్రపంచ కప్‌లో ఆడే అవకాశం కోల్పోవడం చిన్న విషయం కాదు. ఆటగాళ్ల కెరీర్‌లపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుంది' అని భజ్జీ వెల్లడించాడు.


**ఇదంతా 'ఈగో'..** 'బంగ్లా ఆటగాడిని ఇక్కడ ఆడించలేదని.. వారి జట్టు మొత్తాన్నే భారత్‌కి పంపడానికి నిరాకరించారు. ఇక్కడ బంగ్లా క్రికెట్ బోర్డు వ్యవహార శైలే పద్ధతిగా లేదు. దేనికైనా చర్చల ద్వారానే పరిష్కారం వెతకాలి. కానీ వారు నేరుగా 'భారత్‌కు రాం' అని చెప్పడం తప్పు. ఇది ఈగో సమస్యగా మారింది. భారత పిచ్‌లపై బంగ్లా స్పిన్నర్లకు మంచి అవకాశాలుండేవి. ఇంగ్లండ్ లేదా ఆస్ట్రేలియాలో అయితే వారికి కష్టమయ్యేది. ఇక్కడ అయితే రెండో రౌండ్‌కి చేరి కొన్ని సంచలనాలు సృష్టించే అవకాశం కూడా ఉండేది. ఈ రాజకీయ ఒత్తిళ్లు ఆటగాళ్ల కెరీర్‌పై ప్రభావం పడేలా చేశాయి' అని హర్భజన్ అభిప్రాయం వ్యక్తం చేశాడు.

## నా రికార్డును బ్రేక్ చేయలేకపోయావ్.. అభిషేక్ శర్మను ఆటపట్టించిన యువీ






న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20లో టీమిండియా 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచులో అభిషేక్ శర్మ విధ్వంసం సృష్టించాడు. కేవలం 20 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్సుల సాయంతో ఏకంగా 68 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ నేపథ్యంలో కేవలం 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అంతర్జాతీయ టీ20ల్లో అత్యంత వేగంగా అర్ధ శతకం బాదిన రెండో బ్యాటర్‌గా అభిషేక్ నిలిచాడు. అతడి బ్యాటింగ్‌కు ఫిదా అయిన టీమిండియా క్రికెట్ దిగ్గజం యువరాజ్ సింగ్(జబీలతీజీతీ ాతినిణష్ట్ర).. అభిని ఎక్స్ వేదికగా ప్రశంసించాడు.సిక్సర్ల వీరుడు యువరాజ్ సింగ్ ట్రైనింగ్‌లో అభిషేక్ శర్మ) రాటుదేలిన విషయం తెలిసిందే. అభిషేక్ 14 బంతుల్లో అర్ధసెంచరీ చేయడంపై ఆయన ఫన్నీగా స్పందించారు. 'ఇప్పటికీ 12 బంతుల్లో ఫిఫ్టీ చేయలేకపోయావ్.. సరే లే వెల్ ప్లేయిడ్. ఇలానే కొనసాగించు' అని ట్వీట్ చేశాడు. ఈ ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.అంతర్జాతీయ టీ20ల్లో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ బాదిన రికార్డు యువరాజ్ సింగ్ పేరిటే ఉంది. ఇంగ్లండ్‌పై కేవలం 12 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసి చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచులోనే యువీ 6 బంతుల్లో 6 సిక్సులు కొట్టి ప్రత్యర్థులకు చుక్కలు చూపించాడు. తాజా మ్యాచ్‌లో అభిషేక్ శర్మ 14 బంతుల్లో హాఫ్ సెంచరీ బాది ఈ ఘనత సాధించిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో అతను హార్దిక్ పాండ్యా రికార్డ్‌ను అధిగమించాడు. గతేడాది సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాదాడు.అంత ఈజీ కాదు: అభిషేక్'జట్టు నా నుంచి ఆశిస్తున్నది విధ్వంసకర బ్యాటింగే. కానీ అది అన్ని సార్లు సాధ్యపడదు. యువీ ఫాస్టెస్ట్ ఫిఫ్టీ రికార్డును బ్రేక్ చేయడం అంత ఈజీ కాదు. కానీ భవిష్యత్తులో ఏదైనా జరగవచ్చు. బ్యాటర్లందరూ బాగా ఆడుతున్నారు. ఈ సిరీస్ ముందు ముందు ఇంకా సరదాగా సాగబోతోంది. లెగ్‌సైడ్ వైపు ఆడటం అనేది ఫీల్డ్ ప్లేస్‌మెంట్ మీద ఆధారపడి ఉంటుంది. ఒకవేళ నాకు గ్యాప్ దొరికితే ఆఫ్ సైడ్ కూడా షాట్లు కొట్టగలను. నేను కేవలం ఫీల్డింగ్‌కు తగ్గట్లుగా ఆడాలనుకుంటాను' అని అభిషేక్ వెల్లడించాడు.




# తొమ్మిది కాదు..99 సినిమాలు తీసినా అలాగే!




హిట్ మెషిన్ అనీల్ రావిపూడి సక్సెస్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటి వరకూ తొమ్మిది సినిమాలు డెరెక్ట్ చేసాడు. తొమ్మిది సినిమాలు బ్లాక్ బస్టర్ అయ్యాయి. పాన్ ఇండియాలో రాజమౌళి సంచలనమైతే? రీజనల్ మార్కెట్ లో రావిపూడి మరో సంచలనం. ఇన్ని విజయాలు సాధించిన డైరెక్టర్ కి సహజంగా విజయ గర్వం ఉ ంటుంది. తానో సూపర్ స్టార్ గా ఫీలైనా చెల్లుతుంది. ఎందుకంటే సక్సెస్ అన్నది ఆ స్థాయిలో ఇంపాక్ట్ చూపిస్తుంది. కానీ అనీల్ రావిపూడిలో విజయ గర్వం అన్నది ఇసుమెత్తు కూడా లేదు. అసలు గర్వం అనే పదమే అనీల్ కు తెలియదేమో అనిపిస్తుంది. సాక్షాత్తు ఓ జర్నలిస్టే అనీల్ ని చూసి ఈ విషయాలన్నీ రివీల్ చేసాడు. ఇన్ని సక్సెస్ లు వచ్చినా? ఇంత సింపుల్ గా ఎలా ఉంటున్నారు? రెండు మూడు విజయాలు వచ్చిన డైరెక్టర్లే సూపర్ డైరెక్టర్లగా ఫీలైపోతారు? అహం, తల బిరుసుతో వ్యవహరిస్తుంటారు. ఎదుట వారిని నువ్వెంత? అన్నట్లు చూస్తారు. కానీ అనీల్ మాత్రం తొమ్మిది బ్లాక్ బస్టర్లు ఇచ్చినా? అలాగే ఉన్నాడు? అంటే దానికి అనీల్ సమాధానం ఏంటో తెలుసా? తొమ్మిది కాదు...99 హిట్లు ఇచ్చినా? సరే తాను అలాగే ఉంటానన్నాడు. తాను పుట్టి పెరిగిన వాతావరణం అలాంటిదన్నాడు. తాను స్టార్ డైరెక్టర్ గా ఏనాడు ఫీల అవ్వ లేదన్నాడు. అసలు ఆ ఆలోచనే బుర్రలోకి రానివ్వనన్నాడు. దిగువ మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన వాడిగా అన్ని రకాల ఇబ్బందులు..కష్టాలు తనకు తెలుసునన్నాడు. ఇప్పటికీ తనకు తెలిసిన వాళ్లు ఎవరైనా రోడ్డు మీద కనిపిస్తే కారు దిగి వాళ్లతో పాటు కబుర్లు , చెప్పి అక్కడే టీ తాగి వస్తానన్నాడు. ఒకరు ఎక్కువ..మరొకరు తక్కువ అనే భావన తనకెప్పుడు ఉండదన్నాడు. మనిషిని మనిషిలా గౌరవించడమే తెలుసునన్నాడు. అనీల్ 'పటాస్' తో డైరెక్టర్ గా పరిచమయ్యాడు. ఆ తర్వాత తొమ్మిది సినిమాల్ని డైరెక్ట్ చేసి హిట్లు అందుకున్నాడు. డైరెక్టర్ గా అతడి గ్రాఫ్ తారా స్థాయికి చేరింది. 'పటాస్' సమయంలో ఎలా ఉన్నాడో? ఇప్పటికీ అలాగే ఉన్నాడు. తెలిసిన వారు ఎవరు కనిపించినా జోవియల్ గా మాట్లాడుతాడు. సరదగా అందరితో కలిపిసోతాడు. అనీల్ లో ఈ రెండు లక్షణాలు ఎంతో మందికి దగ్గర చేసాయి. అనీల్ లో ఆ గుణం చూసే ప్రచారమంటే దూరంగా చివరికి లేడీ సూపర్ స్టార్ నయనతార కూడా దిగొచ్చి ప్రచారం చేసింది.

# నైట్ యాక్షన్ లో మ్యాచో స్టార్!



మ్యాచో స్టార్ గోపీచంద్ కథానాయకుడిగా సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో అత్యంత భారీ బడ్జెట్‌తో ఓ చారిత్రక యాక్షన్ ఎపిక్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. 7వ శతాబ్దానికి చెందిన చారిత్రాత్మక ఘట్టం ఆధారంగా రూపొందుతుంది. ఇందులో గోపీచంద్ వారియర్ పాత్రలో కనిపించనున్నాడు. ఇప్పటికే గోపీచంద్ న్యూ లుక్ ఆకట్టుకుంటుంది. పాత్ర లో మ్యాచోస్టార్ మేకోవర్ ఎంతో కొత్తగా ఉంది. పొడవైన జుట్టు, గుబురు గడ్డంతో పూర్తిగా న్యూలుక్ లో అదర గొడు తున్నాడు. తాజాగా ఈ సినిమాకు సంబంధించి అప్ డేట్ వైరల్ అవుతోంది. షూటింగ్ దాదాపు క్లైమాక్స్ కు చేరుకున్నట్లు తెలుస్తోంది. భారీ క్లైమాక్స్ సహా కొన్ని కీలక సన్నివేశాలు పూర్తి చేయాల్సి ఉంది. ప్రస్తుతం షూటింగ్ హైదరాబాద్‌లోని ఒక భారీ సెట్‌లో జరుగుతోంది. ఈ ఒక్క క్లైమాక్స్ కోసమే దాదాపు 25 రోజుల సుదీర్ఘ షెడ్యూల్‌ను మేకర్స్ ప్లాన్ చేశారు. ఈ షెడ్యూల్ అంతా పూర్తిగా రాత్రిపూటే జరుగుతోంది. ఇందులో గోపీచంద్ సహా ప్రధాన పాత్రలపై కీలక యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. టాలీవుడ్‌లో ఇప్పటి వరకు ఏ హీరో ప్రయత్నించని రేంజ్‌లో ఈ యాక్షన్ సన్నివేశాలు ఉండబోతున్నాయని సమాచారం. స్టంట్ మాస్టర్ వెంకట్ ఆధ్వర్యంలో ఈ సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది. ఈ నైట్ షెడ్యూల్ పూర్తయితే మేజర్ పార్ట్ షూట్ పూర్తయినట్లేనని చిత్ర వర్గాల సమాచారం. అలాగే ఈ సినిమా కోసం టాప్ క్లాస్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు. సంకల్ప్ కొంత మంది హాలీవుడ్ టెక్నిషియన్లను హైర్ చేసుకు న్నాడుట. సీజీ, విజువల్ ఎఫెక్ట్స్ కి సంబంధించిన పార్ట్ పై హాలీవుడ్ టెక్నిషియన్లు పని చేస్తున్నారుట. నిర్మాణ పరంగా ఎక్కడా రాజీ పడకుండా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తుండగా, సౌందర్ రాజన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చూస్తున్నారు. ఈ సినిమా విజయం కూడా గోపీచంద్-సంకల్ప్ లకు కీలకం. గోపీచంద్ కొంత కాలంగా ఫ్లాప్ ల్లోనే ఉన్నాడు. సరైన హిట్ పడి చాలా కాలమవుతుంది. చేస్తోన్న ఏ ప్రయత్నం ఫలించడం లేదు. సరిగ్గా అదే సమయంలో సంకల్ప్ స్టోరీ వినిపించడం..హిస్టారికల్ కాన్సెప్ట్ కావడంతో? మరో ఆలోచన లేకుండా లాక్ చేసాడు. సంకల్ప్ కూడా 'ఘాజీ' తర్వాత హిట్ అందుకోలేదు. రెండు..మూడు సినిమాలు చేసినా ఫలితాలు నిరాశ పరిచాయి. మంచి టెక్నీషియన్ గా పేరు వచ్చినా? కొత్త అవకాశాలు అందుకోవడంలో వెనుబడ్డాడు. దీంతో సంకల్ప్ విజయం కోసం కసిగా పని చేస్తున్నాడు.

# గేమ్ ఛేంజర్ తర్వాత.. దిల్ రాజు బిగ్ గేమ్!



టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్స్ లో ఒకరైన దిల్ రాజుకు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఇప్పటికే కెరీర్ లో ఎన్నో సినిమాలతో బ్లాక్ బస్టర్స్ హిట్లు అందుకున్న ఆయన.. డిస్ట్రిబ్యూటర్ గా తన సత్తా ఏంటో అనేకసార్లు వలు చిత్రాలతో చూపించా రు. అలా అటు సినిమాలు నిర్మిస్తూనే.. ఇటు డిస్ట్రిబ్యూట్ చేస్తూ.. దిల్ రాజు బిజీగా ఉంటారు. ఎప్పుడూ తనదైన ప్లాన్ తో ముందుకెళ్తుంటారని చెప్పాలి. అయితే గత ఏడాది దిల్ రాజుకు గట్టి ఎదురుదెబ్బలు తగిలాయి! ముందుగా సంక్రాంతికి వచ్చిన గేమ్ ఛేంజర్ మూవీతో డిజాస్టర్ మూటగట్టుకున్నారు. హెవీ బడ్జెట్ తో రూపొందిన ఆ మూవీ.. భారీ నష్టాలు మిగిల్చింది. కానీ అదే పొంగల్ కు వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం మూవీతో బిగ్ రిలీఫ్ అందుకున్నారు. బాక్సాఫీస్ వద్ద భారీ హిట్ గా నిలిచిన ఆ సినిమా.. దిల్ రాజుకు మంచి లాభాలు అందించింది. కానీ ఆ తర్వాత దిల్ రాజు రిలీజ్ చేసిన వివిధ సినిమాలు బాక్సాఫీస్ వద్ద మళ్లీ నిరాశపరిచాయి. ఆర్థికంగా లాభాలు కూడా తెచ్చిపెట్టాయి. అయితే ఇప్పుడు ఆయన 2026లో మాత్రం బిగ్గెస్ట్ ప్లాన్ తో రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. నిజానికి ఈ ఏడాది సంక్రాంతికి భారీ లాభాలు అందుకున్నారు దిల్ రాజు. ఆయన నిర్మించిన సినిమాలేం రిలీజ్ కాకపోయినా.. డిస్ట్రిబ్యూటర్ గా హిట్స్ అందుకున్నారు. మన శంకర వరప్రసాద్ గారు, అనగనగా ఒక రాజు, నారీ నారీ నడుమ మురారి చిత్రాలను నైజాం, వైజాగ్ ఏరియాల్లో రిలీజ్ చేసి మంచి లాభాలు సాధించారు. అదే సమయంలో ఇప్పుడు నిర్మాతగా పలు భారీ బడ్జెట్ సినిమాలను రూపొందిస్తున్నారు. టాలీవుడ్ లో ప్రస్తుతం రెండు చిత్రాలను నిర్మిస్తున్న దిల్ రాజు.. బాలీవుడ్ లో రెండు ప్రాజెక్టు స్టార్ట్ చేయనున్నట్లు తెలుస్తోంది. తెలుగులో చూసుకుంటే విజయ్ దేవరకొండ, రవికిరణ్ కోలా కాంబినేషన్ లో రూపొందుతున్న రౌడీ జనార్ధన్ సినిమాను దిల్ రాజు.. దాదాపు రూ.100 కోట్లకు పైగా బడ్జెట్ తో నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీప్రసాద్ లీడ్ రోల్ లో వేణు ఎల్దండి తెరకెక్కిస్తున్న ఎల్లమ్మ మూవీని ఎట్టినట్లు సమాచారం. త్వరలో ఆ చిత్రాలు సెట్స్ పైకి వెళ్లనున్నట్లు టాక్. మరోవైపు, టాలీవుడ్ లో బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన సంక్రాంతికి వస్తున్నాం మూవీని బాలీవుడ్ లో రీమేక్ చేయాలని దిల్ రాజు ప్లాన్ చేస్తున్నారు. అందుకు తెలుగు వెర్షన్ కన్నా ఎక్కువ బడ్జెట్ అవ్వనుందని వినికిడి. దాంతోపాటు సల్మాన్ ఖాన్ హీరోగా ఓ సినిమాను భారీ వ్యయంతో ఓ సినిమా రూపొందించనున్నారని టాక్ వస్తోంది. ఏదేమైనా ఇప్పుడు బిగ్ గేమ్ తో రంగంలోకి దిగుతున్న దిల్ రాజు.. ఎలాంటి హిట్స్ ను అందుకుంటారో అన్నది వేచి చూడాలి






# ఇకపై సమంత నిడుమోరు!



సాధారణంగా హీరోయిన్లు పరిచయమైన సమయంలో టైటిల్స్ కార్డులో హీరోయిన్ పేరుతో లేదా పేరు చివరనా తండ్రి పేరుతో కలిపి వేసుకుంటారు. సాధారణంగా హీరోయిన్లు పరిచయమైన సమయంలో టైటిల్స్ కార్డులో హీరోయిన్ పేరుతో లేదా పేరు చివరనా తండ్రి పేరుతో కలిపి వేసుకుంటారు. ఇంటిపేరు మాత్రం పెద్దగా వెలుగులోకి రాదు. ఇంటిపేరుతో హీరోయిన్ పేరు అంటే తెలుగు నటీమణుల విషయంలోనే కనిపిస్తుంది. కానీ అదే హీరోయిన్ పెళ్లి అయిన తర్వాత భర్త పేరు లేదా? ఇంటి పేరుతో టైటిల్ కార్ట్స్ లో హైలైట్ అవుతుంది. సమంతను తీసుకుంటే సమంత పెళ్లికి ముందు వరకూ సమంతగానే టైటిల్ కార్ట్స్ లో కనిపించింది. అక్కినేని నాగచైతన్యను వివాహం చేసుకున్న తర్వాత సమంత అక్కినేనిగా టైటిల్ కార్ట్స్ లో పడేది. కొంత కాలం కాపురం అనంతరం విడిపోయే సమయంలో సమంత ఇన్ స్టా గ్రామ్ నుంచి అక్కినేని ని తొలగించి సమంతగా మార్చుకుంది. మొన్నటి వరకూ అలాగే కొనసాగింది. ఇటీవలే బాలీవుడ్ దర్శక, నిర్మాత రాజ్ నిడిమోరును రెండవ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇకపై సమంత పేరు సమంత నిడిమోరుగా నెట్టింట ప్రాచుర్యంలోకి రానుంది. ప్రస్తుతం సమంత ప్రధాన పాత్రలో 'మా ఇంటి బంగారం' అనే చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. నందిని రెడ్డి దర్శకత్వంలో రూపొందుతుంది. ఈ సినిమాకు మూల కథను అందించింది రాజ్ నిడిమోరు. దీంతో ఈసినిమా టైటిల్స్ కార్డులో సమంత నిడిమోరుగా వెలుగులోకి రానుందని తెలుస్తోంది. ప్రస్తుతం సమంత నటిస్తోన్నది ఈ చిత్రం ఒక్కటే. 'ఖుషీ' తర్వాత అమ్మడు నటిస్తోన్న చిత్రం కూడా ఇదే. ఎన్నో బాలీవుడ్ ప్రయత్నాలు చేసి రాజ్ నిడిమోరుతో ప్రేమలో పడింది గానీ కొత్త అవకాశాలు మాత్రం ఒడిసి పట్టుకోలేకపోయింది. 'శుభం' సినిమాతో సమంత నిర్మాతగానూ కొత్త ప్రయాణం ప్రారంభించిన సంగతి తెలిసిందే. 'మా ఇంటి బంగారం' చిత్రం కూడా సమంత నిర్మిస్తోంది. ఇలా 'ఖుషీ' తర్వాత సమంత సొంత బ్యానర్లోనే పని చేస్తోంది. అలాగే హీరోల్ని పెళ్లి చేసుకున్న పలువురు హీరోయిన్లు చూస్తే మహేష్ ను నమ్రత పెళ్లి చేసుకుని ఘట్టమనేని కుటుంబంలోకి అడుగు పెట్టారు. అప్పటి నుంచి ఘట్టమేని కోడిలిగానే ప్రాచుర్యంలోకి వచ్చారు. అలాగే అమల కూడా అక్కినేని నాగార్జునను ప్రేమ వివాహం చేసుకున్న వారే. అలాగే నాగచైతన్య రెండవ వివాహం తెలుగు అమ్మాయి శోభిత ధూళిపాళను పెళ్లి చేసుకున్నాడు. అప్పటి నుంచి శోభిత ఇంటిపేరు మారింది. వరుణ్ తేజ్ ని లావణ్య త్రిపాఠి పెళ్లి చేసుకుని కొణిదెల కుటుంబంలోకి అడుగు పెట్టింది. ఇంకా ఇలాంటి జంటలు మరికొన్ని ఉన్నాయి

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**